RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 140 పేజీలు: 08 మంగళవారం04 నవంబర్2025








# ఘోర రోడ్డు ప్రమాదం

## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన టిప్పర్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళుతున్న టిప్పర్ ఢీ కొట్టిన ఘటనలో 19 మంది చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.బస్సుపై టిప్పర్ పడటంతో , బస్సు లోపల చిక్కుకుకుపోయినవారిని బయటకు తీయడం కష్టమైందిఈ ప్రమాదంలో మృతి చెందినవారిలో 14మంది మహిళలు, నలుగురు పురుషులు, ఒక పసికందు ఉన్నారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చెప్పారు.బస్సులో 72 మంది ఉన్నట్లు కండక్టర్ తెలిపారని తెలంగాణ ఏడీజీపీ మహేశ్ భగవత్ వెల్లడించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కేసు..

## నవంబర్ 24కు విచారణ వాయిదా

ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశం మరోసారి హైకోర్టు దృష్టికి వచ్చింది. ఈ రోజు హైకోర్టులో ఈ కేసుపై విచారణ జరిగింది.ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియలు, ఆర్థిక అంశాలు, స్థానిక సంస్థల వారీగా సరిచూడాల్సిన అంశాలపై చర్చించి తమ అభిప్రాయం సమర్పిస్తామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో హైకోర్టు ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.



# తేజస్వీపై ఓవైసీ ఆగ్రహం..

ప్రజా గొంతుక డెస్క్ దీనిపై ఓవైసీ స్పందిస్తూ.. "బాబు ఉగ్రవాదిని ఇంగ్లీషులో రాయగలరా..?" అంటూ సెటైర్లు వేశారు. "నీ ముందు వంగి నమస్కరించని వాడిని, అడుక్కోని వాడిని, నీ తండ్రి(లాలూ ప్రసాద్ యాదవ్)కు భయపడిని వాడిని.. నువ్వు అతడిని పిరికి వాడు అంటావా.? నా ముఖం మీద గడ్డ, తలపై టోపీ.. అది నన్ను ఉగ్రవాదిగా చేస్తుందా..? నీలో ఎంత ద్వేషం ఉంది" అని ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టన్నెల్ పనులు పూర్తి చేస్తాం

## కమీషన్లు రావనే కేసీఆర్ ఎస్ఎల్బీసీని పట్టించుకోలేదు

ప్రజా గొంతుక డెస్క్ టన్నెల్ బోర్ మిషన్ తో పనులు చేయటం చాలా కష్టంగా మారిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. జరుగుతున్న పనులపై బీఆర్ఎస్నేతలు రాజకీయం చేయటం తగదన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా టన్నెల్ పనులు పూర్తిచేసి తీరుతామని గట్టిగా చెప్పారు. అసలు పనులు జాప్యం జరగటానికి కేసీఆర్, హరీష్ రావే కారణమని ధ్వజమెత్తారు. కేసీఆర్ కు చిత్తశుద్ది ఉండుంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవన్నారు. కమీషన్లు రావని తెలిసిన తర్వాత ఎస్ఎల్బీసీ పనులను కేసీఆర్ గాలికి వదిలేసినట్లు ఆరోపించారు. పదేళ్ళ బీఆర్ఎస్ హయాంలో టన్నెల్ పనులు పది కిలోమీటర్లు కూడా పూర్తికాలేదని చెప్పారు.






# కాంగ్రెస్,బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్

ప్రజా గొంతుక డెస్క్ పత్తి రైతులతో పాటు అసంపూర్తిగా ఉన్న చెనాక-కోర్ట ప్రాజెక్టు పనులపై బీజేపీ ఎమ్మెల్యే ఎందుకు మాట్లాడటం లేదని.. దీన్ని బట్టి చుస్తే ఇక్కడ కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య పక్కా మ్యాచ్ ఫిక్సింగ్ ఉందని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

# ఏపీలో ఎలక్ట్రిక్ బస్ ప్లాంట్

ప్రజా గొంతుక డెస్క్ రాయలసీమ ప్రాంతంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేస్తామని హిందుజా గ్రూప్ ప్రకటించింది. అంతేకాకుండా, కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్‌ను స్థాపిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏపీలో గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హిందుజా నేతలు అంగీకరించారు.అనంతరం, ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్‌రాల్డ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై, పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం04 నవంబర్2025

## మీర్జాగూడ రోడ్డు ప్రమాదం దురదృష్టకరం: సిపిఐ నర్రగిరి



క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి శంషాబాద్, నవంబర్ 3(ప్రజా గొంతుక) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలినర్రగిరి మాట్లాడుతూ “చేవెళ్ల మీర్జాగూడ వద్ద బస్సు ప్రమాదం చోటుచేసుకోవడం దురదృష్టకరం. బస్సు మీదకు టిప్పర్‌లోని కంకర పడిపోవడంతో నిరపరాధులు ప్రాణాలు కోల్పోవడం మానవత్వాన్ని కలచివేసింది. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నా,” అన్నారు.ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే అవసరమైన మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అంతేకాక, మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




## అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి

టీఎస్ యుటిఎఫ్ గండీడ్ మండల శాఖ అధ్యక్షులు %డ% ప్రధాన కార్యదర్శి డిమాండ్ గండీడ్ నవంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి వెలుబడుతున్న అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని బీఈడీ కళాశాలకు డైట్ కళాశాలకు మరియు మెడికల్ గ్రౌండ్స్ పేరుతో జిల్లా వ్యాప్తంగా అక్రమ డిప్యూటేషన్ లో బదిలీలకు పాల్పడం సరైన చర్య కాదని గతంలో బీఈడీ మరియు డైట్ కళాశాలలకు కొంతమంది టీచర్లకు డిప్యూటేషన్లు ఇచ్చారు మౌఖిక ఆదేశాలతో మరికొంతమంది డిప్యూటేషన్లలో పనిచేస్తున్నారు వర్క్ అడ్జస్మెంట్ లో కూడా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కాకుండా ఉపాధ్యాయుల స్వార్థం కోసం వారికి అనుకూలమైన స్థలాలకు వర్క్ అడ్జస్మెంట్ చేశారు. మానవత హృదయంతో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న టీచర్లకు మేలు చేయాల్సింది పోయి ఆ ముసుగులో అక్రమార్కులకు డిప్యూటేషన్ బదిలీలను ఇస్తున్నారని అటువంటి వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో అక్రమ చర్యలపై ఆందోళన చేపడుతామని టి ఎస్ యుటిఎఫ్ గండీడ్ మండల శాఖ అధ్యక్షులు గంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య సీనియర్ నాయకులు రవిబాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



## ప్రజావాణి కి 111 దరఖాస్తులు

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలను అధికారులకు తెలియజేశారు.అర్జీల స్వీకరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ , %ూూ% పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖాధికారులకు అప్పగిస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. తహసిల్దార్లు, శాఖాధికారులు ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే పెండింగ్ లో ఉన్న ఆయాశాఖలకు సంబంధించి ప్రజావాణి దరఖాస్తుల పై ఆరా తీస్తూ దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా మొత్తం 111 దరఖాస్తులు ప్రజావాణికి అందినట్లు అధికారులు వెల్లడించారు.ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు దారుణ హత్య



జనగామ జిల్లా (చిల్పూర్ మండలం) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ జీ రమేష్ చిల్పూర్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ముత్యాల సురేష్ ( 30) అనేయువకుడిని చీరతో ఊపిరాడకుండా చేసి చాలా దారుణంగా చంపారు సురేష్ వాళ్లకి బూతగాదాలు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు.మరియు హంతకులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు



## గిరిజన తండాలో నీటి సమస్యను పరిష్కరించిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 03: మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని సీతారాం తండాలో మంచినీటి సమస్య ఉందని తాండవాసులు చెప్పగానే వెంటనే స్పందించి నా ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,అలాగే వారి సొంత నిధుల నుండి బోరు వేయించి నూతన బోరు మోటర్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేమారెడ్డి కుమ్మరి శంకర్,చరివిరాల అశోక్ కుమార్,బాలేష్,సుమన్ గారి రవీందర్ గౌడ్,సీతారాం తాండ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ నాయక్,శ్రీనివాస్,చందర్, విజయ్,మహేందర్,అశోక్, మాలోత్ రాజు,మాజీ ఉపసర్పంచ్ కోలియా,ధంజా శ్రీను, కోలా పాండు, బదిలీ,అనిత,హెూలీ,లక్ష్మి,శాంత, సక్కుబాయి,తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నాయకులు సామినేని రామారావు గారికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు చెందిన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సామినేని రామారావు గారు శుక్రవారం ఉదయం ఇంట్లో వాకింగ్ చేస్తుండగా ఇంట్లోకి చొరబడిన దుండగులు ఆయనపై దాడి చేసి అత్యంత కిరాతకంగా గొంతు కోసి హత్య చేశారు. ఈ సందర్భంగా సోమవారం నాడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారితో కలిసి వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి హత్యా రాజకీయాలకు తెలంగాణలో చోటు లేదు అని స్పష్టం చేశారు. రామారావు గారి కుటుంబానికి అండగా నిలబడతామని, కేసును త్వరగా ఛేదించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## హరీష్ రావును పరామర్శించిన నర్సాపూర్ ఎమ్మెల్యే.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 03: తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారయణ రావు ఇటీవల పరమ పదించిన సందర్భంగా సోమవారం రోజున గౌరవనీయులైన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారిని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ నీయులైన స్థానిక శాసన సభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి , శివ్వంపేట పిఏసిఎస్ డైరెక్టర్ గూడూరు యాదాగౌడ్ , మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు లాయక్ భాయ్ , బి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం , మాజీ వైస్ ఎంపిపి సిలువేరి ఆంజనేయులు , సీనియర్ నాయకులు పానగారి వెంకటేష్ పాల్గొన్నారు.



## బీసీ జాక్ మరియు 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలోఎమ్మార్వో కి వినతి పత్రం

ప్రజాగొంతుక /కేసముద్రం/ నవంబర్ /3 బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగాలు ,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుల తొమ్మిదవ షెడ్యూల్ చేర్పు మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా ఈరోజు స్థానిక ఎంఆర్ఓ కి వినతి పత్రం బీసీ జాక్ 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ప్రతినిధులు ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా బీసీ జాక్ చైర్మన్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం తరపున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ మూడు మరియు నాలుగు ద్వారా మార్చి 2025లో విద్యా, ఉద్యోగ ఉద్యోగాలు ,స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది .ఈ బిల్లులో గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి .రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి, కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . వీటితో పాటుగా బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి మరియు వాడికి సంబంధించిన నిధులు కూడా కేటాయించాలని కోరారు .నామినేట్ పోస్టుల్లో, కమిషన్లు ,బోర్డులో మరియు సలహా మండలాల్లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ, ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఇది సామాజిక న్యాయం, సమాన అవకాశాలకు ,తగు ప్రాతినిధ్యం, రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నర్సయ్య, కంచ వెంకన్న ,శీలం సత్యనారాయణ , సామల వెంకటేశ్వర్లు, రామడుగు శ్రీనివాస్ సామల రమేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు వేగవంతం పెంచండి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 3 :తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా సోమవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ముఖ్యమైన అంశాలు చర్చించి తీర్మానం చేయడం జరిగింది.మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు గారికి సంఘం కార్యవర్గ కమిటీ ఆనకాలంపంటకొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్నివేగంగాపెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు గారిని కోరడం జరిగింది.తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు అంతం గారి వెంకటేశం జిల్లా గౌరవాధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య మైసయ్య యాదవ్ ఆధారంలోకమిటీ సభ్యులందరూ కలిసి జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది .వానకాలంపంట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రంగు మారిన వడ్లు ధాన్యాన్ని కలిసిన ధాన్యాన్ని ఒక గింజ పోకుండా రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేయాలని యాసంగిపంట సన్నబడ్లబోనస్ ఈ ఆనకాల పంట సన్నబడ్లబోనస్ కలిపి రెండు పంటల బోనస్ ప్రభుత్వం చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని వెంటనే బోనస్ చెల్లించడానికి జిల్లా కలెక్టర్ గారికి ఆదేశాలిచ్చ రాష్ట్రంలో అందరి రైతులకు రెండు పంటల బోనస్ చెల్లించాలని తీర్మానించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన పంట వరి ధాన్యం దళారుల చేతికి పోకుండా కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం కాకుండావచ్చినవడ్లులారీలు కాకుండా ట్రాక్టర్ల ద్వారా రైస్ మిల్లల్లో ఇబ్బందిలేకుండ చూడాలని కలెక్టర్ కోడ జరిగిందిఅధికారులక కలెక్టర్ ఆదేశాలిచ్చరెండు మూడు రోజుల్లో నిల్వ లేకుండా కొనుగోలు కేంద్రంలో ఉన్నవ ధాన్యమంతతరలించడానికి జిల్లా యంత్రంగా వేగంగా చేయాలని కలెక్టర్ కోరడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం పెట్టిన స్కీముల సరైన టైంలో రైతులకు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతుల తరపునసంఘంసంఘం తరపునసభ్యులు కోరడం జరిగింది.



## కొంతన్ పల్లిలో చింతల కరుణాకర్ రెడ్డి ఆర్థిక సహాయం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 03:మెదక్ జిల్లా. శివంపేట మండలం,కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన గంపలి పోచయ్య కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో ఆదివారం రోజున రాత్రి మరణించడం జరిగింది.ఈ యొక్క విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి తన యొక్క సొంత నిధుల నుండి అక్షరాల 5,000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ యొక్క సందర్భంగా గ్రామస్తులు, మరియు సీకేర్ యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.



శివంపేట మండల ఫ్యాక్స్ ఛైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 03:మెదక్ జిల్లా.శివంపేట మండలం,కొంతన్ పల్లి గ్రామానికి చెందిన గంపల పోచయ్య గత కొన్ని రోజులతో అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజున రాత్రి మరణించడం జరిగింది.ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట మండల ప్యాక్స్ చైర్మన్ గౌరవ శ్రీ చింతల వెంకట్రామిరెడ్డి అన్నగారు వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొల్లారం కుమార్, గంపల శ్రీనివాస్, ఉప్పరి వెంకటేష్, బొల్లారం శ్రీనివాస్, వంకి శ్రీనివాస్, శ్రీరాములు, వీరబోయిన బిక్షపతి, గంపల గణేశ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొమ్ము అశోక్ యాదవ్ కు3వ సారి గౌరవ డాక్టరేట్ అందించిన మంత్రి అజారుద్దీన్



ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఈరోజు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఇండియన్ మాజీ క్రికెట్ కెప్టెన్ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు మహమ్మద్ హజారుద్దీన్ చేతుల మీదుగా మూడోవ గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కి అందజేశారు అనంతరం మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ అశోక్ యాదవ్ చేసిన సేవలు అమోఘం అని నిరుపేదలకు వృద్ధులకు కరోనా నేపథ్యంలో కష్టకాలంలో ఉన్న వారికి దాదాపు 25 వేల మందికి సహాయ సహకారాలు అందించిన ఆయన సేవలు అమోఘం అని సామాజిక సేవలో 2023 సంవత్సరం లో ఇంటర్నేషనల్ ఏషియన్ కల్చర్ యూనివర్సిటీ మొదటి గౌరవ డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. అలాగే అశోక్ సేవలను గుర్తించి 2024న గ్లోబల్ అసోసియేషన్ జర్మనీ యూనివర్సిటీ రెండవ డాక్టరేట్ ని ప్రధానం చేయడం జరిగింది . ఈ సంవత్సరం 2025లో ప్యారడైజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ మూడవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. ఇలా అశోకు సేవలను గుర్తించి పలు సంస్థలుఇ నంది అవార్డు నీ మహాత్మా గాంధీ అవార్డు ఇలా అనేక అవార్డ్స్ తీసుకొని సేవారంగంలో వెళ్తున్న అశోక్ యాదవ్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఇంకా అనేక సేవా కార్యక్రమాల్లో ముందుకు పోవాలని అభివృద్ధికి మానవత్వంతో ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఇండియన్ మాజీ కెప్టెన్ తెలంగాణ తెలంగాణరాష్ట్ర మంత్రి గా నియమించిన తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతన మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ని పూల బోకేతో సన్మానించడం జరిగిందని ఆయన చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోవడం చాలా సంతోషకరమని నన్ను అభినందించడం హర్షించదగ్గ విషయంగా భావిస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞత వందనములు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంకే రాజేష్ పాల్గొన్నారు

# మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించిన



బి ఆర్ ఎస్ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ 03 11 2025మెదక్ జిల్లా వెల్దుర్తిఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ గారు అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్ విల్లా లోని ఆయన నివాసానికి వెళ్లి బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్ కృష్ణ గౌడ్ మోహన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ వెంకటేశం శ్రీనివాస్ రెడ్డి కలిసి పరామర్శిం చడం జరిగింది.తన్నీరు సత్యనారాయణ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడునీ ప్రార్థించారు.

# ప్రభుత్వ భూముల కబ్జాల పై బి.ఆర్.ఎస్ నాయకుల నిరసన హాస్యాస్పదం




సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్ కుత్బుల్లాపూర్ నవంబర్ 03 ( ప్రజా గొంతుక )ప్రభుత్వ భూముల కబ్జా పై ఆదివారం బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు నిన్న పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసారని దాన్ని హైడ్రా పట్టించుకోవట్లేదని నిన్న నిరసన చెయ్యడాన్ని సిపిఐ గా ఆస్వాదిస్తున్నామని కానీ ఆక్కడే కాకుండా గత ప్రభుత్వ హయాంలో బి ఆర్ ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,వారి అండతో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయ్యాయని వాటి పైన కూడా మాట్లాడాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శి స్వామి లు షాపూర్ నగర్ ఏఐటీసీ కార్యాలయంలో నేడు ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....బిఆర్ఎస్ నాయకులు చిత్తశుద్ధితో ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు పనిచేయాలని కేవలం వ్యక్తిగతంగా లేక రాజకీయ ప్రచారం కోసం మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటారని ఇది దొంగలే దొంగలు అన్నట్టు ఉన్నదని కావున గత ప్రభుత్వ హాయంలో ఈ ప్రభుత్వ సహాయం లో జరుగుతున్న అక్రమాలపైన కూడా పోరాటం చేయాలని అన్నారు. హైడ్రాధికారులు కూడా స్పందించి గతంలో కూర్చున్న చోట్ల మల్ల నిర్మాణం జరుగుతున్నాయంటే వాటి వెనకాల గల కారణాలను ప్రజలకు వివరించాల్సినటువంటి బాధ్యత హైడ్రా కమిషనర్ రంగనాథ్ పైన ఉన్నదని, కుత్బుల్లాపూర్ లో పరికిచెరువు, చింతలచెరువు, ఏపీఎస్ఎఫ్సి భూములు, జగద్గిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూములు రక్షిస్తామని కూల్చివేతలు చేస్తామని చెప్పి నేడు పేద ప్రజల వద్దకు మాత్రమే వెళ్లి ఉన్న వాళ్ల అక్రమ నిర్మాణాలపై పోవట్లేదని, గతంలో కూల్చిన చోట నేడు మళ్లీ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని కాబట్టి హైడ్రా వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష



జగిత్యాల జిల్లా నవంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి వాహనాలు తనిఖీలు చేపట్టగా ఓల్లెపు సమ్మయ్య తండ్రి కనుకయ్య, 39 సంవత్సరాలు గల, జగదేవ్ పేట గ్రామం, వెల్గటూర్ మండలం అను నతడు మద్యం సేవించి తన టు వీలర్ పై రాగా అతన్ని తనిఖీ చేయగా 550 బి ఎ సి వచ్చినది. ఇతన్ని జగిత్యాల కోర్ట్ నందు ప్రవేశపెట్టగా స్పెషల్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ జగిత్యాల్ 10 రోజుల జైలు శిక్ష విధించినారు. ఈ సందర్భంగా గొల్లపల్లి ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచిస్తూ, హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిందిగా తెలియజేసినారు.



# సూర్యాపేటలో సందడి చేసిన సినీ నటి,జబర్దస్త్ ఫేమ్ అనసూయ

మణిముఖర జ్యువెలరీ ప్రారంభం ప్రజా గొంతుక న్యూస్,(నవంబర్ 03)సూర్యాపేట: వినియోగదారుల మన్ననలు పొందినంత వరకే వ్యాపారాలు కొనసాగుతాయని సినీ నటి,జబర్దస్త్ ఫేమ్ అనసూయ అన్నారు. జిల్లా కేంద్రంలో ఎంజీ రోడ్డు లోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన మణి ముఖర జువెలర్స్ దుకాణం ను ఆమె వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డితో కలిసి ప్రారంభించి సోమవారం సూర్యాపేటలో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర రాజధానికి ధీటుగా సూర్యాపేటలో జ్యూయలరీ షాపు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. రకరకాల బంగారం, డైమండ్స్, వెండి ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని వినియోగదారులు ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా ఆదరిస్తూ అతిపెద్ద సరికొత్త వెరైటీలతో లైట్ వెయిట్ జువెలరీ ఏర్పాటు చేసేందుకు దోహదం చేసిన వినియోగదారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మణిముఖర జ్యువెలర్స్ నిర్వాహకులు తెడ్ల కిషోర్, ఉమా,సాయి కిరణ్, మహేశ్వరి, చాందినీ, తదితరులు పాల్గొన్నారు



# బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.జూబ్లీహిల్స్ ఎలక్షన్ లో ప్రచారంలో భాగంగా హిందు,వుల పైన భారత దేశ సైనికుల పైన అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి సీఎం రేవంత్ రెడ్డి పుటకు కో పార్టీ మరే రేవంత్ రెడ్డి భారత సైన్యం యొక్క చరిత్ర తెలియని మూరు?డు ఆపరేషన్ సింధూరపైన అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ మీద ఉన్నటువంటి ప్రేమ పుట్టిన దేశం మీద లేకపోవడం సిగ్గు చేటు ఎంఐఎం పార్టీ ఓటు బ్యాంకు కోసం హిందువుల పైన భారతీయ జనతా పార్టీ పైన నోటికొచ్చినట్టు మాట్లాడడం సరికాదు.పూటకో పార్టీ మారుస్తూ రేవంత్ రెడ్డి తన అవసరం కోసం ఎంతకైనా దిగజారే విధంగా మాటలు మాట్లాడుతున్నారు.గతంలో భారత సైన్యం యొక్క పోరాటాన్ని అవమానపరిచి మాట్లాడిన కేసీఆర్ కి తెలంగాణ ప్రజలు చెప్పిన గుణపాటమే ఈరోజు కాంగ్రెస్ పార్టీకి అదేగతి పడుతున్నది నిజం ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ దూడల బిక్షం గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేష్ యాదవ్ యాస అశోక్ రెడ్డి పబ్బతి శేఖర్ గౌడ్ కట్ట కృష్ణ లగోని పాండు పోట్టబత్తిని బాలరత్నం పులిగిల్ల శ్రీనివాస్ చారి అల్మాస్పేట గౌతమ్ గుర్రం రవీందర్ పాలాది పాండు మద్దోదు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# చలో హైదరాబాద్ గోడపత్రిక, బ్రోచర్ ఆవిష్కరణ

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తేదీ 7 నవంబర్ 2025 రోజున పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తలపెట్టిన భారీ నిరసన దీక్ష కొరకు "చలో హైదరాబాద్"విజయవంతం కొరకు గోడపత్రికలను మరియు బ్రోచర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చౌటుప్పల శాఖ అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్యలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల సాధనకై చేపట్టిన భారీ నిరసన దీక్షలో అందరూ పెన్షనర్లు పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా పెన్షనర్లకు నగదు రహిత ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ ఎచ్ ఎస్) లో మరియు సేవలు అందించాలని, పెన్షనర్లకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలన్నీ ఏక మొత్తంలో చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న కరువు భత్యం బకాయిలు చెల్లించాలని, 01 జూలై 2023 నుండి పే రివిజన్ కమీషన్ అమలు చేస్తూ బకాయిలు చెల్లించాలన్న న్యాయమైన కోరికల సాధనకై చేపట్టిన భారీ నిరసన దీక్షను విజయవంతం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆర్థిక కార్యదర్శి బడుగు శ్రీరాములు ఉపాధ్యక్షులు నారగోని కృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. బిక్కు నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బద్దం వసంత, ముఖ్య నాయకులు చోల్లేటి రాజయ్య, బాతరాజు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం04 నవంబర్2025

# ఫీజు బకాయిలు ఇవ్వమంటే విజిలెన్స్

## దాడులా.ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శిఎండీ. అన్వర్




మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రైవేట్ కళాశాలలోపెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కళాశాలలు బంద్ చేస్తు ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నిరాసిస్తూ ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి అన్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ డిగ్రీ,పీజీ,ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు నవంబర్ 3నుండి నిరవధిక బంద్ చేస్తామని ప్రకటిస్తే ప్రభుత్వం ఫీజు బకాయిల నిధులు నిర్వీర్యం అవుతున్నాయని విజిలెన్స్ దాడులు చేస్తున్నామని ప్రకటిస్తూ ప్రైవేట్ ఉన్నత కళాశాలల యాజమాన్యాలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని,విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వమంటే తనిఖీల పేరుతో బెదిరింపులు చేయడం సరికాదని, ఫీజు బకాయిలు మొత్తం ఇచ్చిన తర్వాతే తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వంకు తనిఖీలు ఈరోజు గుర్తుకువచ్చాయని ఇన్ని రోజులు ఎందుకు రాలేదని? రాష్ట్రంలో 8వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులు చదువులతో చెలగాటమాడుతుందని అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి ప్రతినెల 500 కోట్ల బకాయిలు విడుదల చేస్తామని చెప్పిహామీ విస్మరించారని,యాజమాన్యాలు బకాయిల విడుదల కోసం దసరా పండుగ ముందు సమ్మె చేస్తే దసరా,దీపావళి పండుగ లోపు యాజమాన్యాలకు 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మోసగించి ఇప్పటికీ కేవలం 300 కోట్లు మాత్రమే విడుదల చేశారని, ఓవైపు విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక, యాజమాన్యాలు కళాశాల నిర్వహణ చేయలేక సిబ్బందికి జీతాలు ఇవ్వలేక ఇబ్బందులు పడుతూన్నారని బకాయిలు విడుదల అయ్యే వరకు ఉద్యమిస్తామని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ ఉద్యమిస్తూ మంత్రులను, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు, హరీష్ జిల్లా నాయకులు అరవింద్, సందీప్, వికారం, సాయి, శ్రీకాంత్, వంశీ, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించండి ప్రభుత్వ

## హాస్పిటల్ కాన్పులు పెంచండి






డిప్యూటీ డీ యమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు నాయక్... ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర టౌన్.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున తెలంగాణ స్టేట్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆదేశాలు మేరకు మధిర నియెజకవర్గ పరిధిలో ఉన్న మండల పీహెచ్ సీ లు బనిగండ్లపాడు దెందుకూరు, మధిర పీపీ యూనిట్ మాటూరు పేట బోనకల్ చింతకాని ముదిగొండ వల్లభి తదితర పీహెచ్సి వైద్య అధికారులు, మొత్తం సూపర్ వైజర్ క్యాడర్, పల్లె దవఖానా సిబ్బంది ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు కలిపి స్థానిక మార్కెట్ యార్డ్ లో వున్న రైతు వేదిక నందు సమావేశపరచి అన్ని ఆరోగ్య కార్యక్రమంలు డాక్టర్ చంద్ నాయక్ వైద్య అధికారులు సమక్షంలో సంపూర్ణముగా వర్క్ రివ్యూ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ ప్రధానముగా మాతా శిశు ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచాలి అని ప్రతి అర్హత కల్గిన బిడ్డకు సంపూర్ణ సార్వత్రిక వ్యాది నిరోధక టీకాలు డోసులు వారిగా షెడ్యూల్ ప్రకారం టార్గెట్ లు పూర్తి చెయ్యాలని అదే విధంగా అసంక్రమిక వ్యాదులు క్యాంపులు ఆన్ లైన్ 100% పూర్తి చేయాలని, పల్లె దవఖాన బస్తీ దవఖానా వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంత పట్టణ ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని ఆయన వ్యక్తి గతంగా ప్రతి సబ్ సెంటర్, పల్లె దవఖాన సిబ్బందిని రివ్యూ చేసి వర్క్ ప్రోగ్రాస్ గురించి తెలుసుకొని 100%టార్గెట్ లు పూర్తి చెయ్యాలని డాక్టర్ చందు నాయక్ వివరించినారు.ఈ కార్యక్రమంలో పైన వివరించబడిన సిబ్బందితో పాటు మధిర టీబీ యూనిట్ సిబ్బంది కూడ పాల్గొన్నారు.

## ప్రైవేటు వ్యాపారులకు దళారులకు పత్తిని అమ్ముకోవద్దు



ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి,గండ్ర సత్యనారాయణ రావు ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (నవంబర్ 3) :హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీఐ పత్తి కనుగోలు కేంద్రాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు రిబ్బన్ కట్ చేసి పత్తి కనుగొన్న కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ప్రైవేటు వ్యాపారులకు, దళారులకు ప్రైవేటు వ్యక్తులకు పత్తిని అమ్మ వద్దని అమ్మి మోసపోవద్దని పత్తిని తేమ శాతం ఉండేలా జాగ్రత్తగా చూసుకొని సీసీఐ కేంద్రాల్లో తప్పనిసరిగా విక్రయించాలని తేమశాతం 20 శాతం ఉండే విధంగా కనుగోలు చేయాలన్నారు ప్రతి ఎకరాకు 7 కింటలు కనుగోలు చేయాలనే నిబంధన కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి 12 క్వింటాళ్లు కనుగోలు చేసేలా రైతులకు సహకరించాలన్నారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అధికారులు వెంటనే నివేదిక అందేలా సహకరించాలని అన్నారు పత్తి కనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు తప్పనిసరిగా రైతు" కపాస్ కిసాన్ యాప్"ద్వారా స్లాట్ బుక్ చేసుకుని పత్తిని సిసిఐ కేంద్రానికి తీసుకురావాలని రైతులకు సూచించారు ఈ సందర్భంగా వివిధ పంటలకు సంబంధించిన మద్దతు ధర పోస్టర్ ను ఎమ్మెల్యేలు అధికారులు ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు ప్రతినిధులు అధికారులు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి నిజాయితీ చాటుకున్న మధిర డిపో ఆర్టీసీ సిబ్బంది

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర డిపో బస్సు నెం ఏ పి 29%%2056 ఎక్సప్రెస్ బస్సు, ఖమ్మం నుండి మధిర కు వస్తుండగా ఒక ప్రయాణికుడు పేరు సజ్జ శోభనబాబు మధిర ఎంప్లాయిస్ కాలనీ వాస్తవ్యులుఖమ్మం నుండి మధిర కు ప్రయాణం చేస్తూ తను కూర్చున్న సీట్ లో తన యొక్క మొబైల్ ఫోన్ మర్చిపోయి బస్సు ను అత్కూర్ ఎక్స్ రోడ్ లో దిగి వెళ్ళినారు.బస్సు మధిర బస్టాండ్ కి వెళ్ళిన తర్వాత బస్సు లో మొబైల్ ఫోన్ పడి ఉండడం గమనించిన బస్సు కండక్టర్. ఎస్ కె. నాగుల్ మీరా ఇ.827064 డ్రైవర్ ఆర్.శ్రీనుఇ మొబైల్ లోని నంబర్స్ ద్వారా సదరు ప్రయాణికుడి కి సమాచారం ఇవ్వడం జరిగింది. సెక్యూరిటీ సిబ్బంది- రాజేష్ సమక్షంలో రూ 18,000/- విలువ గల రియల్మీ మొబైల్ ఫోన్ ను సదరు ప్రయాణికుడి కి అప్పగించడం జరిగింది. పోయిన తన మొబైల్ ను తిరిగి అందజేసినందుకు కండక్టర్ డ్రైవర్ కి మరియు గౌరవ డిపో మేనేజర్ డి.శంకర్రావు కి, మధిర డిపో సిబ్బంది కి ఈ సందర్భంగా సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ఆదివాసీగిరిజనులు ఏటూరు నాగారం ఐటీడీఏ ముట్టడి





వెంకటాపురం నవంబర్ (3) ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, లోని పలు గ్రామా నుండి చిరుతపల్లి రామారం జల కాలనీ బిజినపల్లి మురుమూరు పుసూరు వాజేడు స్వచ్ఛందంగా ఒక్కొక గ్రామం నుండి 200 నుంచి 500 వరకు గిరిజన ప్రజలు పెద్ద ఎత్తున నుండి ఏటూర్ నాగారం ఐటిఐ ముట్టడికి వందలాదిగా గిరిజనలు గిరిజన సంఘాల నాయకులు 1000 వరకు వెళ్లి ఏటూరు నాగారం ఐటీడీఏ ముందు ధర్నా చేశారు. వివరాల్లోకి వెళితే లంబాడీలను బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని నిధులు నియామకలు అధికారం చట్టబద్ధంగా మాకు రావలసిన అన్ని గిరిజన ప్రాంతాలలో ఉన్న ఆదివాసి గిరిజలకే న్యాయంగా దక్కాలని కోర్స నరసింహమూర్తి డిమాండ్ చేశారు. ఇలా కానిపక్షంలో ఈ పోరాటం ప్రభంజనం లాగా పువ్వెత్తున వేగీసి పడుతూ ప్రళయంగా మారి ఈ రాజకీయ నాయకులను వారికి కొమ్ముకాసే వర్గాలను ఈ గిరిజనుల చేసే పోరాటంలో కొట్టుకుపోతారని ఆదివాసీలు ముక్తకంఠంతో చెబుతున్నారు. మాకు న్యాయం జరిగే వరకూ మా పోరాటాన్ని ఆపమని స్వచ్ఛందంగా ప్రజలు మరియు గిరిజన సంఘాల నాయకులు పోరాడుతామని చెప్తున్నారు. ఈ పోరాటంలో పాల్గొన్నవారు కోర్స నరసింహమూర్తి పర్షిక సతీష్ గోపి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక సమస్యలపై బీజేపీ పోరుబాట

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక (నవంబర్ 3) భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై మండల సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ గారు హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో అర్హులైన ఇండ్లు లేనినిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లకేటాయింపులు పారదర్శకంగా మంజూరు చేయాలని అన్నారు మరియు మొంతా తుఫాన్ ప్రభావం వలన నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అన్నారు ముఖ్యంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి అన్ని హామీలను అమలు చేయాలని అన్నారు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి చత్తా చాటాలని అన్నారు అదేవిధంగా ఈ నెల 6, 7 తేదీలలో కలెక్టర్ ఆఫీస్ ముందు ప్రజా సమస్యలు ముఖ్యంగా రైతు సమస్యలపై భారతీయ జనతా పార్టీ నిరాహార దీక్ష తలపెట్టిన సందర్భంగా మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు యువత పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బండ ప్రసాద్ ,మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామబ్రహ్మచారి, కొన్నెరాజ్ ,మండల ఉపాధ్యక్షులుతలకొక్కుల శ్రీనివాస్ , యువ మోర్చా అధ్యక్షులు చిలువేరు వెంకటేష్ ,కలకుంట్ల రాజేందర్, సాగర్ ,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి





చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో 21 మంది అమాయక ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరం,కలచివేసే విషయం. ఈ భయానక ఘటనపై నేను తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు మునుగోడు మాజీ ఎమ్మెల్యే శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ విషాద సమయంలో వారి కుటుంబాలకు ధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సదుపాయాలు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే,ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ప్రజల ప్రాణ భద్రత కోసం రహదారులపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరమని ప్రభుత్వానికి సూచించారు.

## మోడల్ స్కూల్ లో పోలీస్ కళాబృదం చేత అవగాహన





జగిత్యాల జిల్లా నవంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి మండలంలోని మగ్గిడి మోడల్ స్కూల్ లో ఎస్సై ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు చట్టాలు, షీ టీం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, గాంజా నిర్మూలన, రోడ్డు ప్రమాదాల పైన అవగాహన, విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, డయల్ 100, అనేక పోలీసు చట్టాల పైన పోలీస్ కళాబృందం చేత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పోలీసు కళాబృందం అనేక చట్టాల పైన పాటలు పాడడం జరిగింది మరియు ఈ సందర్భంగా ధర్మపురి ఎస్సై ఉదయకుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులని, సైబర్ నేరాల పట్ల మోసపోవద్దని చైతన్యంతో మెలగాలని, గొప్ప చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని విద్యార్థులకు చైతన్యపరిచినారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ , అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు , పోలీస్ కళాబృందం పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## నూతన ఎస్సై పి.శ్రీనివాసులు ను మర్యాదపూర్వకంగా కలిసిన

–కేటి దొడ్డి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలానికి శనివారం నూతన ఎస్సై గా పి.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు ఈ విషయం తెలుసుకున్నా కేటి దొడ్డి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి గువ్వల దిన్నె గువ్వలదిన్నె జంబయ్య మాదిగ సోమవారం మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై హామీ ఇస్తూ.. మండల పరిధిలోని శాంతి భద్రతల కోసం కృషి చేస్తానని అన్నారు.అదే విదంగా ఎమ్మార్పీఎస్ నాయకులకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పాగుంట కర్ణప్ప మాదిగ,పెద్ద రెడ్డి మాదిగ,అంపన్న మాదిగ, ఇర్కిచేడు అధ్యక్షులు లక్ష్మన్న మాదిగ, వీరేష్ మాదిగ, నర్సింహా మాదిగ, హన్మంతు మాదిగ, మాశప్ప మాదిగ, గోపి మాదిగ పాల్గొన్నారు.




## మణి ముఖర జ్యువెలర్స్ ను ఆదరించాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 03)సూర్యాపేట: మణి ముఖర జువెలర్స్ ను వినియోగదారులు ఆదరించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వాహకులు తెడ్ల కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన మణిముఖర జ్యువెలర్స్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలు అందించి వ్యాపారం లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,మణి ముఖర జువెలర్స్ నిర్వహకులు తెడ్ల కిషోర్, తెడ్ల ఉమ, మహేశ్వరి, సాయికిరణ్, చాందిని తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ యథేచ్ఛగా అమ్మకాలు

పట్టించుకోని తనిఖీ అధికారులు
ఆందోళనలో మండల ప్రజలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం: మండలం ప్రజా గొంతుక న్యూస్ సోమవారం.నవంబర్ /3 చల్లని కూల్ డ్రింక్ సేద అశ్వాపురం మండల కేంద్రంలోని బేకరీలో స్ప్రైట్ బాటిల్ కొనుగోలు చేసి తాగిన తర్వాత అనుమానం వచ్చి బాటిళ్లపై చూస్తే ఎక్స్పైరీ డేట్ (కాలంచెల్లిన) ఉన్నది. స్ప్రైట్ కంపెనీకి చెందిన కూల్‌డ్రింక్ బాటిల్ కొన్న వ్యక్తి దాని డేట్‌ను పరిశీ లించగా అది కాలం చెల్లినదిగా గర్తించాడు. దీంతో దుకాణ దారుడిని ప్రశ్నించగా డీలర్ తెచ్చిఇచ్చిన సరుకును అమ్మడ మేతప్ప మాకు ఎలాంటి సంబంధం లేదని బుకాయించాడు. కాలం చెల్లించిన కూల్‌డ్రింక్ తాగితే ఆరోగ్య సమ స్యలతోపాటు ప్రాణంమీదికి వస్తుందని డాక్టర్లు చెప్తున్నారు. కూల్ డ్రింక్‌లు, ఇతర తినుబండారాలు కొను గోలు చేసేవారు తప్పని సరిగా తేదీలను చూసుకో వాలని చెప్తున్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజా ప్రభుత్వం

పబ్బు రాజుగౌడ్ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) పేదల సొంతింటి కలను నెరవేర్చి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేసింది.మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు నామాని జయమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మరియు మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఎంఆర్ఓ దీరుబాయి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ రామ్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం మాచర్ల సంతోష్ కుమార్ తొరుపునూరి లింగస్వామి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనారు.

## ఓట్లు మావి సీట్లు మీక అధ్యక్షులు రాజ్ కుమార్




జగిత్యాల జిల్లా నవంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ మూడో రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లను కల్పించేంతవరకు బిసి పోరాటం ఆగదని గల్లి నుంచి ఢిల్లీ వరకు వెళ్లడానికి సిద్ధమని మేము ఎంతో మాకు అంత రిజర్వేషన్ బీసీలకు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు వారికి బీసీ నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు రవి, మండల కోశాధికారి గంగుల కొమురెల్లి, సలహాదారులు చిందం తిరుపతి, బండారి బీరయ్య, బిజెపి బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింత కింది అనసూర్య, కిషోర్ కుమార్, మన్నె రమేష్, టిఆర్ఎస్ నాయకులు కాశెట్టి వీరేశం, బీసీ నాయకులు పుల్కం జలపతి, భూమయ్య, పెద్ది బీరయ్య, రాకేష్, పద్మశాలి సంఘం నాయకులు భోగ భూమయ్య, భోగ రాజేశం, స్వర్గం రాజేశం, యాదవ సంఘం నాయకులు భైర పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



## లైసెన్స్ సర్వేయర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

అదనపు కలెక్టరు కు వినతిపత్రం అందజేతప్రజా గొంతుక న్యూస్,(నవంబర్ 03)సూర్యాపేట: లైసెన్సుడ్ సర్వేయర్లకు గౌరవ వేతనం తోపాటు విధివిధానాలతో కూడిన గైడ్ లెన్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా లైసెన్సుడ్ సర్వేయర్లు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి లో అదనపు కలెక్టర్ కె, సీతారామారావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఐదు నెలల పాటు శిక్షణ కల్పించిందని, అనంతరం ఉత్తీర్ణత సాధించామని లైసెన్సులు జారీ చేసి చాలా రోజులు అవుతున్నా కానీ నేటి కి విధుల్లోకి తీసుకోకపోవడం అన్యాయమన్నారు. భూభారతి చట్టం అమల్లో భాగంగా లైసెన్సు సర్వేయర్ల వ్యవస్థను బలోపేతం చేస్తూ భూ వివాదాల సమస్యల పరిష్కారానికి తీసుకున్న నిర్ణయం గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. తమ శ్రమకు తగ్గ ఫలితం కావాలని, నెలవారీ గౌరవ వేతన సదుపాయం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైసెన్సుడ్ సర్వేయర్లు పంతంగి సాలయ్య, ఈట ప్రశాంత్, గోపిరెడ్డి, సునీల్, పట్టేటి రాజు, సిహెచ్ నాగార్జున, మల్లయ్య, శాంతి వర్ధన్, హరి, మహేష్, ఆంజనేయులు, సైదులు, రాజేష్, సంపత్ కుమార్, రోశయ్య, ఫజల్, నరేష్, వినీత, శ్రేయ, అరుణ, తదితరులు పాల్గొన్నారు



## అక్రమ కేసులకు భయపడేది లేదు.

ప్రజలందరికీ తెలుసు అది కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అని..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/3 పార్టీ మారడం అనేది మీ వ్యక్తిగతం....కానీ మీతో పాటు కాంగ్రెస్ పార్టీ ఆస్తిని కూడా మార్చుతారా. అశ్వాపురం : మొండికుంట కాంగ్రెస్ భవన్లో స్థానిక నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు విలేకరుల సమావేశంలో ఆ పార్టీ ముఖ్య నేతలు మాట్లాడుతూ... 1980లో కాంగ్రెస్ పార్టీ నిర్మాణానికి స్థల దాత పిల్లారిశెట్టి హరిబాబు కుటుంబ సభ్యులు ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ కలిసి ఇందిరమ్మ భవనం నిర్మించుకున్నారని అదే కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుని రెండుసార్లు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించుకోగా 2019లో గెలిచిన రెండు నెలలకే మీరు పార్టీ మారడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ ఆస్తిని కూడా మారుస్తారా అని ప్రశ్నించారు ఇప్పటికైనా మీకు రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీ మూలలను మర్చిపోవద్దని ఈ సందర్భంగా గుర్తు చేశారు.నిన్న అదివారం రోజున మణుగూరు లో జరిగినటువంటి పార్టీ కార్యాలయం సంఘటన లో మేము పాల్గొనకపోయినప్పటికీ మీరు ఇచ్చిన ఫిర్యాదు లో మా పేర్లు పెట్టడం తోనే మీ అబద్ధాలకు హద్దు లేదు అని తెలుస్తుంది. మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టుకున్న భయపడేది లేదని అన్నారు.కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబట్టుల ఉపేందర్,యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కమటం నరేష్,మాజీ పీఏసీఎస్ చైర్మన్ కందిమళ్ల రామిరెడ్డి,మాజీ సర్పంచ్ పులసాని రామిరెడ్డి,కొప్పుల శ్రీనివాసరెడ్డి,సురకంటి గంగారెడ్డి,ముస్కు వీరారెడ్డి,శ్యామకూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు



## సీఎం రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు ఆగ్రహం

జగిత్యాల జిల్లా నవంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బిజెపి జిఎస్టి జిల్లా కో కన్వీనర్జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో బిజెపి జిఎస్టి జిల్లా కో కన్వీనర్ గంగుల కొమురెల్లి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల భాగంగా రేవంత్ రెడ్డి గారు ఆర్మీ సైనికులను అనుచిత మాటలసను సంబోధించడన్నీ ఖండిస్తున్నాము ముఖ్యమంత్రి గారు వెంటనే బహిరంగ క్షమాపణ ఆర్మీ సైనికులకు దేశ ప్రజలకు చెప్పాలని జిల్లా జిఎస్టి జిల్లా కో కన్వీనర్ డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని దీ %ఎఅజ్ూఎ% తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశాము ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చింతకింది అనసూయ కొత్తూరు బాబు మన్నె రమేష్ కన్నం పవన్ తడగొండ అంజయ్య చింతకింది కిషోర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, కలెక్టర్ సత్య శారద పంట నష్టం పరిశీలన





ప్రజా గొంతుక రాయపర్తి వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ కేంద్రం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయడం, ధాన్యం తక్షణమే కొలిచేలా, చెల్లింపులు సమయానికి జరగాల్సిన చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై కలెక్టర్ ముఖ్యంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, బరువులు కొలిచే యంత్రాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉన్నట్లు సూచించారు. అలాగే రైతులకు తేమ శాతం నాణ్యత ప్రమాణాలపై పాఠాలు అందించి అవగాహన కల్పించాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొండూరు ఉకల్ గ్రామాలలో పంటలకు జరిగిన నష్టం జిల్లా కలెక్టర్ పరిశీలించి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు చెరువులు కాజ్వే స్థితి ప్రజల రాకపోకలకు అంతరాయం రాకుండా ఇరిగేషన్ ఇంజనీరింగ్ శాఖలతో సమన్వయం చేసి కాజ్వే, బ్రిడ్జిల ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం04 నవంబర్2025

# మర్రిగూడ మండల కేంద్రంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని .ప్రారంభించిన తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడెం రైతు సేవా సహకారబ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం శివన్న గూడెం, కుదభక్షపల్లి లో,మర్రిగూడ తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ చైర్మన్ భలేం నరసింహతో కలిసి వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తహసిల్దార్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ఒడ్లు తెచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిఇఓ మధు ,ఏవో సుజాత, ఆర్ఐ జహీరుద్దీన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులనుఆశీర్వదించిన పబ్బు రాజుగౌడ్



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) శుభం ఫంక్షన్ హాల్ లో లింగోటం గ్రామానికి చెందిన చెన్నగొని లింగస్వామీ గౌడ్ -రాణి కుమార్తె నూతన పట్టు వస్త్ర అలంకరణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మరియు మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మరియు సింగల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్లు మరియు మార్కెట్ డైరెక్టర్లు మరియు లింగోటం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# షైన్ హై స్కూల్ లో సాక్షి స్పెల్ బీ ఎగ్జామ్



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ స్థానిక షైన్ హై స్కూల్ లో సాక్షి స్పెల్ బీ ఎగ్జామ్ నిర్వహించారు. ఈ ఎగ్జామ్ లో మొత్తం 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో కేటగిరీ 3 లో 16 మంది, కేటగిరీ 4 లో ఇద్దరు పాల్గొన్నారు. ఈ ఎగ్జామ్ కరెస్పాండంట్ అన్సార్ పాషా ప్రిన్సిపాల్ ఎ. శ్వేత ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు శ్రీవాణి ఆధ్వర్యంలో జరిగింది.. ఈ సందర్భంగా కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి ఎగ్జామ్స్ నిర్వహించి వారిలో నైపుణ్యాలను పెంచుతున్నందుకు సాక్షి టీం కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# కాంగ్రెస్ కార్యాలయం అయితే అడిగితే ఆధారాలు చూపించి ఎవరిది అయితే వాళ్ళు తీసుకునే వాళ్లు : మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సోమవారం.ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/3తాను ఆ స్థలం పట్టా దారు దగ్గర నుంచి కొనుగోలు చేశాం. ఎవరి స్థలం ఇంకెవరో దానం చేసానని చెబితే ఎలా కుదురుతుంది. 2010 లో రూ. 2 లక్షలకు స్తలం కొనుగోలు చేశాం. 2023 లో చందా హరిక్రిష్ణ నుంచి కొనుగోలు చేయడానికి ఆ నాడు చందా హరిక్రిష్ణ ఎక్కడున్నాడు. ప్రజలకు తెలియదా... చేతగాకే భౌతిక దాడులకు పాల్పడ్డారు. గుండ్ల సింగారం ఇసుక రీచ్ ను ఆశగా చూపి చందా హరిక్రిష్ణ నుంచి కాగితాలు రాపించుకుని ఉండొచ్చు. కానీ కార్యాలయం మాది అంటే ఆధారాలు చూపి మీదే అయితే ఇచ్చేవాళ్ళం కదా.. దాడులకు పాల్పడటం తీవ్రంగా కండిస్తున్నాం. డి ఎం ఎఫ్ టి. నిధులు పాలేరు, మధిర కే ఐ.తరలివేస్తుంటే ప్రశ్నించిన అందుకే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారు. కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల కేంద్రం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన అంతోటి ఆదినారాయణ లక్ష్మి దంపతుల కుమారుడు అంతోటి రవి ప్రసాద్ సునీత దంపతుల గారాల పట్టి సిద్దార్థ లక్ష్మీనారాయణవర్ధన శ్రీ పుట్టిన రోజు వేడుకలు బోనకల్ మండల కేంద్రంలో గల శాంతి నిలయంలో మానసిక వికలాంగులు వృద్ధులు అభాగ్యుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి ఫ్రూట్స్ స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాంతి నిలయం నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 42 శాతం బీసీల రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం ఆగదు.

-అఖిల పక్షం మరియు 42% బీసీల రిజర్వేషన్ సాధన సమితి-అయిజమండల ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (ప్రజా గొంతుక ):ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..రాష్ట్రంలో 42 శాతం రిజ ర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెర వేర్చడానికి సన్నద్ధం కావాలని ప్రభుత్వపరంగా రిజర్వేషన్ అమలు చేయడానికి మీనమేషాలు లెక్కిస్తున్న పాలకవర్గాలు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని గ్రహించి ఇచ్చినట్టే ఇచ్చి తిరిగి యధాస్థితికి తీసుకురావాలని కుట్రలు పన్నుతున్నారని, ఈ కుట్రలను భగ్నం చేసి పోరాడి సాధించుకోవాలని పిలుపుని చ్చారు. జనాభాలో సుమారు 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం సోషనీయ మని ఆ రిజర్వేషన్లను కూడా అమ లు చేయకపోవడం దుర్మార్గమని ప్రభుత్వం తాము ఇచ్చిన జీవోను అమలుపరచడానికి రాజ్యాంగ పరంగా తీసుకోవలసిన చర్యలను తీసుకోవాలని ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వవలసిన బిజెపి ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసే దిశగా కదులుతున్నాయని బీసీలు తమ హక్కులను తమ భాగ స్వామ్యాన్ని పోరాడి సాధించు కోవాలి ఎవరో బిచ్చం వేస్తే రిజ ర్వేషన్లు రావని ఐకమత్యంతో కదలాలని వారు కోరారు. ఎమ్మార్వో కు వినతిపత్రం ఇస్తూ 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయమని కోరుతూ ప్రజలు బీసీలు ఇచ్చిన విన్నపాన్ని ప్రభుత్వానికి పంపాలని కోరారు.మీ డిమాండ్ ను ప్రభుత్వానికి పంపుతానని ఎమ్మా ర్వో గారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు, కురువ పల్లయ్య, జోష్ రాజు, భరత్, కృష్ణరాజు, సునీల్ కుమార్, మైబు, నర్సింములు, కృష్ణ, కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించండి ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచండి






డిప్యూటీ డీ యమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు నాయక్ ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర టౌన్:: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున తెలంగాణ స్టేట్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆదేశాలు మేరకు మధిర నియెజకవర్గ పరిధిలో ఉన్న మండల పీహెచ్ సీ లు బనిగండ్లపాడు, దెందుకూరు, మధిర పీపీ యూనిట్, మాటూరు పేట బోనకల్ చింతకాని ముదిగొండ వల్లభి తదితర పీహెచ్సి వైద్య అధికారులు, మొత్తం సూపర్ వైజర్ క్యాడర్, పల్లె దవఖానా సిబ్బంది ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు కలిపి స్థానిక మార్కెట్ యార్డ్ లో వున్న రైతు వేదిక నందు సమావేశపరచి అన్ని ఆరోగ్య కార్యక్రమంలు డాక్టర్ చంద్ నాయక్ వైద్య అధికారులు సమక్షంలో సంపూర్ణముగా వర్క్ రివ్యూ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ ప్రధానముగా మాతా శిశు ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచాలి అని ప్రతి అర్హత కల్గిన బిడ్డకు సంపూర్ణ సార్వత్రిక వ్యాది నిరోధక టీకాలు డోసులు వారిగా షెడ్యూల్ ప్రకారం టార్గెట్ లు పూర్తి చెయ్యాలని అదే విధంగా అసంక్రమిక వ్యాదులు క్యాంపులు ఆన్ లైన్ 100% పూర్తి చేయాలని, పల్లె దవఖాన బస్తీ దవఖానా వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంత పట్టణ ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని ఆయన వ్యక్తి గతంగా ప్రతి సబ్ సెంటర్, పల్లె దవఖాన సిబ్బందిని రివ్యూ చేసి వర్క్ ప్రోగ్రాస్ గురించి తెలుసుకొని 100%టార్గెట్ లు పూర్తి చెయ్యాలని డాక్టర్ చందు నాయక్ వివరించినారు.ఈ కార్యక్రమంలో పైన వివరించబడిన సిబ్బందితో పాటు మధిర టీబీ యూనిట్ సిబ్బంది కూడ పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం.

మాజీ ఎంపీటీసీ సి లివేరు విష్ణు(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం దామెర పల్లిలో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రెగ్యులర్ గ్రామ కార్యదర్శి నియమించాలని దామెర భీమనపల్లిమాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు కోరారు. కలెక్టర్ రేట్లో సోమవారం కలెక్టర్ ఇలా త్రీ పాటి జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యలను కలిసి వినతి పత్రం అందజేశారు.

# చెన్నారం గ్రామంలో గీత కార్మికులపై ఈత చెట్ల నరికివేత



ప్రజా గొంతుక వర్ధన్నపేట వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో కల్లుగీత కార్మికుల జీవనాధారం అయిన కల్లు పారుతున్న ఈత చెట్లను కొందరు తన స్వార్ధ ప్రయోజనాల కోసం నరికి%జ% గీత కార్మికుల పొట్టకొట్టారు. ఈత చెట్లను కొట్టడమే తప్పు అని భావించాల్సింది పోయి రాజకీయ అండదండలతో అధికార అహంకారంతో ఏమైనా చేసుకో నేను ఇలానే చేస్తా ఊరికోసం చేసిన ఎవరికైన చెప్పుకో పిర్యాదు చేసుకో అన్నటున్న కొందరి మాటలు విడ్డూరం అహంకారానికి పరాకాష్ట.చెట్లు నరికి గౌడ్ల నష్టం కలిగించిన వరైన వారి వెనుక వున్న వారి అందరిపై చర్యలు తీసుకోవాలని ఎక్సయిజ్ సి ఐ స్వరూప గారిని చెన్నారం గ్రామ గౌడ్లు కోరుతున్నారు...

# జమ్మికుంటలో రోడ్డుపై లోతైన గుంత




ఇరవై రోజులైనా పట్టించుకోని అధికారులు ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో రైతు బజార్ సమీపంలో నడిరోడ్డుపై పెద్ద గుంతపడి పరిస్థితి దయనీయంగా మారింది. నిత్యం ఆటోలు, ఇతర వాహనాలు తిరిగే ఈ మార్గంలో, రోడ్డు మధ్యలో ఏర్పడిన లోతైన గుంతల కారణంగా వాహనదారులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందే రోడ్డు బాగు చేయాలని స్థానిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ అధికారులు, సంబంధిత ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, 23వ వార్డులోని ఈ దెబ్బతిన్న దారికి మరమ్మతులు చేపట్టి, ప్రజల ఇబ్బందులను తొలగించాలని వార్డు నివాసులు కోరుతున్నారు.




# మెంథా తుఫాన్ వళ్ళ నష్టపోయిన రైతులని ఆదుకోవాలి

బీజేపీ మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ప్రజాగొంతుక న్యూస్/లింఘాల ఘనపురం: ఇటీవల సంభవించిన మెంథా తుఫాన్ వళ్ళ మండలంలో నష్టపోయిన రైతులని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ అన్నారు.వారి ఆధ్వర్యంలో మెంథా తుఫాన్ భారీ వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని స్థానిక ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.రైతులు నష్టపోయిన ప్రతి ఎకరానికి యాభై వెయ్యిల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజలు రైతన్నల కోసం ఫసల్ భీమా యోజన పథకాన్ని తీసుకోస్తే ఇప్పటి వరకు తెలంగాణ లో ఆ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచలేదు కాబట్టి నేటి తెలంగాణ ప్రభుత్వం పసల్ భీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని రైతుల తరపున డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వల్లాల వెంకటేష్,మాజీ మండల అధ్యక్షులు గొరిగే సంపత్,ప్రధాన కార్యదర్శి లు, సందీప్,గణేష్,నాయకులు వీరస్వామి,కేమిడి సందీప్, కార్తీక్,సాయి కుమార్,నవీన్, ఆకుల రవి,విజయ్,శివ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# కిష్టంపేటకు బస్సు పునరుద్ధరించాలని వినతి




ప్రజ గొంతుక న్యూస్ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలోని కిష్టంపేట గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరిద్ధరించాలని గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సిరిపురం సత్తయ్య, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు తిరుమల శంకర్, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు చిలక శ్రీనివాస్ సోమవారం రోజున ప్రజా వానిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల డిపో బస్సు జగిత్యాల నుండి కండ్లపెల్లి, కిష్టంపేట మీదుగా అల్లీపూర్, మండల కేంద్రం రాయికల్, దావన్ పెల్లి వరకు ఆర్టీసీ నడపడం వలన పలు గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేదని, ఏవో సాకులు చూపి ఆర్ టి సి వారు బస్సులు నిలిపేయడం వలన కిష్టంపేట గ్రామ ప్రజలు మండల కేంద్రం రాయికల్ వెళ్లాలన్న, జిల్లా కేంద్రం జగిత్యాల వెళ్లాలన్న 2.5 కిలోమీటర్లు నడిచి అల్లీపూర్ రోడ్డుకి వెళ్లి ప్రయాణం చేయవలసి వస్తుందని, ప్రజలు, స్త్రీలు, స్కూల్ విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికి ఎన్నిసార్లు ఆర్ టి సి అధికారులకు విన్నవించిన వారు బస్సును నడుపడం లేదని అన్నారు. కావున కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్టీసీ బస్సును పునరుద్ధరింప చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సిరిపురం సత్తయ్య, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు తిరుమల శంకర్, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు చిలక శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# -జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేత.



-ఐఎఫ్టియు ఆధ్వర్యంలో వినతి పత్రం.- ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్ మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (ప్రజా గొంతుక ): గ్రామ పంచాయతీ మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. తెలంగాణలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సఫాయి కార్మికుల వేతనాలు పెంచి పెర్మనెంట్ చేస్తామని మాట ఇచ్చారు నేటికీ పెండింగ్లో ఉంది అది ఒక్క దిక్కు నిత్యవసర సరుకులు ధరల్లో ఆకాశాన్ని అంటుతుంటే మానెల సరి వేతనం మాత్రం కేవలం 9,500 మాత్రమే ఉన్నది ఈ వేతనంతో మా కుటుంబాలను గడవడం కష్టంగా ఉంది రాష్ట్రంలో సుమారు 50000 మంది కార్మికులు ఉన్నాం. వెంటనే మా సమస్యను పరిష్కరించాలని కార్మికులందరికీ పిఎఫ్ హెల్త్ కార్డులు ఇవ్వాలని ఇంకా మిగిలిన సమస్యలను పరిష్కరించాలని కోరారు.డిమాండ్స్ గ్రామపంచాయతీ,గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి వెంటనే పర్మినెంట్ చేయాలి.సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26వ తేదీ ఇచ్చిన తీర్పురకరం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులు కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రకటించాలి. కార్మికులకు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి సంవత్సరానికి రెండు జతల డ్రస్సులు చెప్పులు ఇవ్వాలి.చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్గ్రేసి 20 లక్షలు ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి.కార్మికులకు నిరుపేదలు దళితులకు కానుక ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి . కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి కేటగిరి వారిగా నియమించాలి.పనిలో ప్రమాదం జరిగిన కార్మికులకు వైద్యం ఖర్చులు అందించాలి ఒకవేళ చనిపోతే చావు ఖర్చులకోసం 30000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 58 సంవత్సరాలు నిండిన కార్మికులకు గ్రావిటీ సర్వీస్ లెక్క కట్టి ఇవ్వాలి.ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న సౌకర్యం 30% ఫిట్మెంట్ జిపి మరియు మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలి అని వారు కోరారు.కార్యక్రమంలో పచ్చర్ల తిమ్మప్ప,కొండపురంనర్సింలు,గంజిపేటకోళ్లఅంజి,మదిలేటితాండ్రపాడు,ప్రభుదాస్,పరంజ్యోతి,గోవిందు, అసలునర్సింహులు,రాజేష్,ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు మర్రిగూడ మండల కన్వీనర్ గా ఏర్పుల పద్మ.




సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ .(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ) :మర్రిగూడ.మండల సిఐటియు కన్వీనర్ గా ఏర్పుల పద్మ ని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పుల పద్మ.మాట్లాడుతూ సిఐటియు నల్లగొండ జిల్లా కమిటీ నా పనిని గుర్తించి నన్ను మండల కన్వీనర్ గా ప్రకటించినందుకు జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.సిఐటియు మర్రిగూడ మండలంలో కార్మిక వర్గ సమస్యలపై అన్ని రంగాల కార్మికుల్ని ఐక్యం చేసి ఉద్యమాలకు సిద్ధం చేస్తానని సిఐటియు బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె అన్నారు .మరో 17.మంది కమిటీ సభ్యులతో కమిటీ ప్రకటించారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ ,జంపాల వసంత.జిపి కార్మికసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నక్క నరసింహ, రాజు నాయక్ ,మంజుల. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల లింగస్వామి, ఎస్ కే కాసిం. అంగన్వాడీ యూనియన్ హలిమ. మధ్యాహ్న భోజన కార్మికులు ఏర్పుల సావిత్ర ,దామెర ప్రమీల. ఐకెపి వివో ఏ పగిళ్ల పురుషోత్తంతదితరులు పాల్గొన్నారు.

# మడికొండ రొట్టెబండలో శుభ్రతా కార్యక్రమం నిర్వహించిన జి డబ్ల్యూ ఎం సి అధికారులు



- శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజ్ ఆదేశాల మేరకు కాజీపేట మండలం, నవంబర్ 3 (ప్రజా గొంతుక): వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండల పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ మడికొండ రొట్టెబండ కాలనీలో సోమవారం శుభ్రతా కార్యక్రమం వర్క్ ను (జి డబ్ల్యు ఎన్ సి) అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమం వర్ధన్నపేట శాసనసభ్యులు,విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కె.ఆర్.నాగరాజ్ ఆదేశాల మేరకు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.కాలనీలో ఉన్న కాలువలు, డ్రైనేజీ లైన్లు,చెత్త కుప్పలు పూర్తిగా శుభ్రం చేయడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్, 46వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు పాల్గొని శుభ్రతా పనులను పర్యవేక్షించారు. అలాగే (జి డబ్ల్యూ ఎం సి) జవాన్ మంద అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్లు రవీందర్, హేమంత్ తదితర సిబ్బంది శ్రమించారు. కాలనీవాసులు వల్లెపు రవి,వల్లెపు కృష్ణ,కుల పెద్ద ఎత్తరి వెంకటయ్య, వల్లెపు కుమార్,రాపోలు రంజిత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి సహకరించారు. శుభ్రతా కార్యక్రమం చేపట్టినందుకు స్థానికులు ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజ్ కి,అలాగే మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక ప్రజలు మాట్లాడుతూ,మడికొండ రొట్టెబండలో తరచుగా మురుగు సమస్యలు ఎదురవుతున్నాయి. గౌరవనీయులైన ఎమ్మెల్యే సూచనతో ఈ రోజు జరిగిన శుభ్రతా కార్యక్రమం వల్ల ఎంతో ఉపశమనం కలిగింది అని పేర్కొన్నారు.ప్రజా ఆరోగ్యం కోసం శుభ్రతా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు...



# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ఎంఎల్హెచ్పీలతో సమీక్షా సమావేశం డాక్టర్ వి. వాణిశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (%మీహ్నాం%) కు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ గారు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎంఎల్హెచ్పీలు తమ ఉద్యోగ విధులను పూర్తిగా అవగాహన చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఎన్సీడీ సర్వేలను సమయానికి పూర్తి చేసి వివరాలను వెబ్సైట్లో నమోదు చేయాలని, మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి మందులు సక్రమంగా అందించాలన్నారు. జ్వర బాధితులకు డెంగ్యూ, మలేరియా ర్యాపిడ్ టెస్ట్లు చేయాలని, గర్భిణీ స్త్రీల ఎర్లీ రిజిస్ట్రేషన్తో కనీసం నాలుగు వైద్య పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించాల్సిందిగా, తగ్గని దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలున్నవారిని స్పూటం పరీక్షలకు పంపాలని తెలిపారు. విధుల్లో సమయపాలన పాటించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ఎంఎల్హెచ్పీలు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో 90% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు సాధించాలని కలెక్టర్ ఆదేశాలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో కనీసం 90 శాతం మంది విద్యా ప్రమాణాలను సాధించాలనే లక్ష్యంతో అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సుల్తానాబాద్, ముత్తారం, జూలపల్లి, ధర్మారం, ఎలిగేడు, కమాన్పూర్ మండలాలకు చెందిన ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెడ్మాస్టర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ముగిసే నాటికి కనీసం 90% విద్యార్థులు ప్రాథమిక విద్యా ప్రమాణాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజు కనీసం అరగంట పాటు తెలుగు, ఇంగ్లీష్ పఠన నైపుణ్యాలపై దృష్టి సారించాలని తెలిపారు. పిల్లల్లో చదవాలనే అలవాటు పెంపొందించడానికి ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. తరగతి గదిలో "ఎలా చదవాలి" అనే పద్ధతిని వివరించి, గోడలపై ప్రతిరోజు కొత్త పదం రాసి పిల్లలకు నేర్పడం ద్వారా వారి పదభాండారాన్ని విస్తరించాలని సూచించారు.లెక్కల పట్ల పిల్లల్లో బలహీనత ఉందని గుర్తించిన కలెక్టర్, మల్టిప్లికేషన్, డివిజన్ వంటి ప్రాథమిక గణిత నైపుణ్యాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. ప్రతి పాఠశాల నెలవారీ లక్ష్యాలు నిర్దేశించి, రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించి పురోగతిని సమీక్షించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.



జగిత్యాల జిల్లా నవంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ ఈనెల నవంబర్ 17న జరగబోయే చలో ఢిల్లీకి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల నుండి ఆయా గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఇన్చార్జులు మరియు అనుబంధాల సంఘాల నాయకులు ఢిల్లీ కార్యక్రమానికి సిద్ధం కావాలని జగిత్యాల జిల్లా ఎంఆర్పీఎస్ ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్ కోరారు. గౌరవనీయులు అభినవ అంబేద్కర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు జస్టిస్ సి.జె.ఐ. గవాయ్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిందితుని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అలాగే రాజ్యాంగాన్ని ధిక్కరించి చట్టాలను లెక్కచేయకుండా మన పట్ల ఎవరు మనల్ని అవమానించిన మన మీద దాడి చేసిన వారిని చట్టం ముందు దోషిగా దోషులుగా నిలబెట్టే విషయంలో వెనుకంజ వేసే ప్రసక్తి లేదని లక్ష్మణ్ స్పష్టం చేశారు. అలాగే ఈనెల 6, న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో నాలుగు జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని, ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా "పద్మశ్రీ" మందకృష్ణ మాదిగ హాజరవుతారని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ నెల 17,న"చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నాయకులు, ఇన్చార్జులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, దళిత సంఘాల నాయకులు, "చలో ఢిల్లీ "కి సిద్ధం కావాలని లక్ష్మణ్ పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో మంగ సాయి నిఖిల్, గట్ల సాయిప్రసాద్, చిట్యాల రాజేష్, నర్సయ్య, వంక వినయ్, తెడ్డు రమేష్, బంగారు ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలోని ప్రతి విద్యా సంస్థకు నూతన గ్యాస్ కనెక్షన్ లు అందించాలి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థకు అవసరమైన్ని చోట్ల ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద నూతన గ్యాస్ కనెక్షన్ లు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని పేదలందరికీ గ్యాస్ కనెక్షన్ అందేలా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పథకం క్రింద ప్రతి సిలిండర్ కొనుగోలు పై 300 రూపాయల సబ్సిడీని వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఇటీవల 23 వేల కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు పేర్కొంటూ, వాటిలో గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబాలకు ఉజ్వల యోజన ద్వారా కనెక్షన్లు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వారీగా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రతి మండలం, మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థల్లో గ్యాస్ కనెక్షన్ లేని చోట్ల వాటిని గుర్తించి, స్థానిక గ్యాస్ ఏజెన్సీల ద్వారా నూతన గ్యాస్ కనెక్షన్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ గ్యాస్ కనెక్షన్ ల సరఫరాకు అవసరమైన నిధులను కలెక్టరేట్ నుంచి పూర్తిగా చెల్లిస్తామని కలెక్టర్ తెలిపారు.మధ్యాహ్న భోజన పథకంలో స్కూల్ పేరుతో గ్యాస్ కనెక్షన్ మంజూరు చేసి, నవంబర్ 25 నాటికి ఏ విద్యా సంస్థలోనూ కట్టెల పొయ్యి పైన వంట చేయకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 04 నవంబర్ 2025

# ఘనంగా పుష్పాలంకరణ పంచకట్టు వేడుక



ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండల పరిధిలో గల ప్రొద్దుటూరు గ్రామ వాస్తవ్యులు తుడుం గోపయ్య - భారతమ్మ దంపతుల కుమారుడు స్వామి - నాగలక్ష్మి దంపతుల కుమార్తె కుమారు లకు రెవరెండ్ పాస్టర్ జె రూబెన్ మరియు తుడుం థామస్ గార్ల చేతుల మీదుగా ఘనంగా పుష్పాలంకరణ మరియు పంచల వేడుక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనత్తలు - మామయ్యలు మేనమామలు - అత్తయ్యలు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు స్థానిక సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరుగండ్లపల్లికాటన్ మిల్లును అకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం ఎర్రగండ్లపల్లి లో లక్ష్మీనరసింహ ఆగ్రో కాటన్ మిల్లును జిల్లా కలెక్టర్ ఇలా త్రి పాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు తీసుకువచ్చిన పత్తిని ఆమె పరిశీలించారు. రైతులకు ఇబ్బంది కలవకుండా పత్తి కొనుగోలు చేయాలని యజమాన్యానికి ఆదేశించారు రైతులు వివరాలను క్రమం తప్పకుండా రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు .ఆమె వెంట ఆర్డీఓ శ్రీదేవి ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాల ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ అల్లిపూర్ పరిధిలోని అల్లిపూర్, అయోధ్య , గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఛైర్మన్ యాదవనేని రాజలింగం, మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ ,ఆర్ ఐ దేవదాస్ , పాలకవర్గ సభ్యులు బత్తుల మహాదేవయ్య, పిడుగు రాంరెడ్డి, పిడుగు రాజారెడ్డి, ఏనుగు జితేందర్ ,సెక్రటరీ ఉపేందర్ , ఏఈఓ సతీష్ , సంఘ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ,మరియు రైతులు పాల్గొనడం జరిగింది

# కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం : కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) మరియు ఆదర్శ పాఠశాలల్లో (మోడల్ స్కూల్స్) 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం కేజీబీవీ మరియు ఆదర్శ పాఠశాలల్లో సుమారు 10 శాతం వరకు సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆ సీట్లను అర్హత గల విద్యార్థులతో నింపడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు తమ విద్యార్హత సర్టిఫికేట్లు, జనన ధృవీకరణ పత్రాలు మరియు అవసరమైన ఇతర పత్రాలతో పాటు దరఖాస్తులను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం వంటి సదుపాయాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలను ఈ పాఠశాలల్లో చేర్పించుకోవాలని ఆయన కోరారు.



# పానుగంటి సందీప్ కుటుంబానికి నవీన్ గుప్తా ఆర్థిక సాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 03:మెదక్ జిల్లా. శివంపేట మండలం,చిన్న గొట్టిముకుల గ్రామానికి చెందిన పానుగంటి సందీప్ బైక్ యాక్సిడెంట్ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, పానుగంటి సందీప్ కుటుంబాని పరామర్శించి, మనోధైర్యం కల్పించి తన సొంత నిధులతో 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరంగా

## పరిష్కరించాలన్న అదనపు కలెక్టర్ డి. వేణు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజిల్లా ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను సత్వరంగా పరిష్కరించాలని, ఏ దరఖాస్తు కూడా పెండింగ్లో ఉంచకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి. వేణు సంబంధిత అధికారులకు ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన గుండ. రమేష్ శాశ్వత వైకల్యం కారణంగా పరిహారం కోరగా, ఎక్సైజ్ శాఖకు రాస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సుల్తానాబాద్‌కు చెందిన బి. రవికుమార్ ఉద్యోగం కోసం చేసిన విజ్ఞప్తిపై వారధి సొసైటీకి సూచనలు జారీ చేశారు. పెద్దపల్లి మండలం తురకల మద్దికుంటకు చెందిన ఎం. సమ్మక్క ఆర్థిక సహాయం కోరగా, డీఆర్డీఓకు రాస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాఘవపూర్ గ్రామానికి చెందిన డి. శంకరయ్య బెల్ట్‌షాపులపై ఫిర్యాదు చేయగా, ఎక్సైజ్ శాఖను చట్టరీత్యా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నవంబర్ 8లోపు క్రీడా, యువజన సంఘాల రిజిస్ట్రేషన్ పత్రాలు

## సమర్పించాలి: జిల్లా అధికారి ఎ.సురేష్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని అన్ని క్రీడా, యువజన సంఘాలు నవంబర్ 8 సాయంత్రం 5 గంటలలోపు తమ రిజిస్ట్రేషన్ పత్రాలను సమర్పించాల్సిందిగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ. సురేష్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ సూచనలు జారీ చేసినట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయం మొదటి అంతస్తులోని గది నం.225లో ఉన్న జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి కార్యాలయానికి సంఘాల ప్రతినిధులు రిజిస్ట్రేషన్ పత్రాలను సమర్పించాలని ఆయన తెలిపారు. గడువు తేది తర్వాత సమర్పించిన పత్రాలను పరిగణనలోకి తీసుకోరని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని రిజిస్టర్ కాబడిన క్రీడా, యువజన సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సురేష్ సూచించారు.మరిన్ని వివరాలకు జిల్లా యువజన క్రీడాశాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, లేదా ఫోన్ నంబర్ 9989090097కు కాల్ చేయవచ్చని ఆయన తెలిపారు.

# బ్రిడ్జి నిర్మాణం కోసం గాడిదతో వినూత్న నిరసన





ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ చీటకోడూర్ గానుగుపహాడ్ గ్రామ ప్రజలు,సమీప గ్రామాల సుమారు 15- 20 ఊర్ల గ్రామ ప్రజలు పడుతున్న బాధలు స్థానిక నాయకులకు తెలియాలి అప్పుడైనా పట్టించుకోవాలని గాడిద కు మంత్రుల ఫోటో కట్టి ఊరేగింపు కార్యక్రమంతో వినూత్న నిరసన తెలిపారు చీటకోడూర్ గానుగుపహాడ్ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్.వారు మాట్లాడుతూ జనగామ మండలంలోని గానుగుపహాడ్ చిటకోడూర్ వంతెన లు నిర్మించాలని గత రెండు సంవత్సరాల నుండి అధికారులకు,ఎంఎల్‌వో, డిసిసి అధ్యక్షులకు,మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చి నా బ్రిడ్జి ల నిర్మాణం మొదలు కాకపోవడం తో 21 రోజుల పాటు జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్షలు చేశామన్నారు.అయినా ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఇటీవల కురిసిన మొంథా తూఫాన్ వల్ల తాత్కాలికంగా వేసిన గానుగుపహాడ్ హుస్నాబాద్ రోడ్డు కొట్టుకుపోయిందని,చీటకోడూర్ కల్వర్టు ఒక్క పక్క మొత్తం కూలిపోయింది అని అధికారులు నాయకులు పట్టించుకోక పోవడం తో పాటు ఇటీవల గానుగుపహాడ్ వద్ద అసంపూర్తి గా ఉన్న వంతెన వద్ద పలు ప్రమాదాలు సంభవించాయన్నారు.ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా ఎన్ని సార్లు తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయినా పట్టించుకోక పోవడంతో సోమవారం గాడిద కు మంత్రుల ఫోటో లు వేసి ఊరేగించి కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అడిషనల్ కలెక్టర్ పింకేశ్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.బ్రిడ్జి సాధన సమితి ఉపాధ్యక్షుడు బాల్నే ఉమాపతి గౌడ్ శీర్షాసనం వేసి నిరసన తెలియచేశారు.ఈ కార్యక్రమం లోగుగులోత్ శ్రీను,రావుల రఘు,ఎలబోయిన రాజు,కర్ర యెలెందర్ రెడ్డి,గోసుల శ్రీనివాస్,గొంగళ్ళ కుమార్ మరియు యూత్ సభ్యులైన గడ్డం హరీష్,గొల్లూరి మహేష్, జోగు శివ,బొట్ల శివ,బొట్ల శ్రీకాంత్,జెరిపోతుల కార్తీక్, బోట్ల ప్రవీణ్,జోగు మధు, తాండ్ర జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: (నవంబర్ 03)రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బిబి గూడెం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చేటప్పుడు ఆరబెట్టుకొని, తేమ శాతం లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఐకెపి సెంటర్ లో ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో చివ్వేంల మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, మాజీ కౌన్సిలర్ రవి, పోలగాని బాలు గౌడ్, రుద్రంగి రవి, టీఎంసీ శ్వేత, సి ఓ ఉమారాణి, ఏఈఓ శైలజ రెడ్డి, ఆర్పి లు బీబీ నిర్మల, సరిత, వనిత, అధ్యక్షురాలు స్వప్న, కమిటీ సభ్యులు మహి, జ్యోతి, సుగుణ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ వ్యాపార మోసాలలో ఇద్దరు నిందితుల అరెస్ట్



జగిత్యాల జిల్లా నవంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ 2 మొబైల్ ఫోన్లు, డెబిట్ %6% క్రెడిట్ కార్డులు,క్యాష్ బిల్ బుక్స్, కొటేషన్ బుక్ మారుతి టీజర్ కార్ స్వాదీనంరాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ వ్యాపార మోసాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకొని నిందితులను రిమాండ్కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు.ఫిర్యాదుదారుడు ఎక్కల దేవి కృష్ణ (43) మార్కండేయ వీధి, జగిత్యాల టౌన్ నివాసి, ఇటీవల ఆన్‌లైన్ ద్వారా వ్యాపార లావాదేవీలలో మోసపోయినట్లు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. విచారణ లో బాగంగా ఈ క్రింది నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. నిందితుల వివరాలు-1:పస్పుల శ్రీధర్ నిర్మల్ టౌన్. 2: కొత్వాక్ క్రిష్ణ ఇద్దం, నిర్మల్ టౌన్ పైన తెలిపిన నిందితులు సిమెంట్ మరియు ఐరన్ సంబంధించిన ఐరన్ ఇతర సామాన్లు మా దగ్గర ఉన్నాయని గూగుల్ క్రోమ్ ద్వారా అడ్రస్సు లు వెతికి పెద్ద షాపుల వారి దగ్గర ఆర్డర్ చేసి చిన్న షాపుల వారికి పంపిస్తూ చిన్న షాప్ ల దగ్గర నుండి డబ్బులు పర్సనల్ ఫోన్ నెంబర్లకు మరియు అకౌంట్ ల కు ఫోన్ పే చేయించుకుంటూ ఏపీ మరియు తెలంగాణలోని పలు షాపులలో మోసం చేసి దాదాపు 12,64,000/- రూపాయలు మోసగించి జగిత్యాల లోని ఆర్ డి ఓ చౌరస్తా వద్ద గల అమూల్య అవైన్ సెంటర్లో పై విధంగా మోసగించిన డబ్బులను ఆన్లైన్ సెంటర్ యజమానికి పంపించి తీసుకునగా వెంటనే ఫిర్యాదుదారుడి యొక్క అకౌంట్ ఫ్రీజ్ కాగా ఫిర్యాదుదారుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపగా పైన నిందితులు ఇద్దరు చేసిన మోసాలను విచారణ చేయగా వీరిపై గతంలో పలు చోట్ల దాదాపు 15 కేసు లు కు పైగా నమోదైనవి మరియు ఈరోజు జగిత్యాల కొత్త బస్టాండ్ ఏరియాలో కారు %ూ-18-%-7507 లో వస్తుండగా వారిని పట్టుకుని తగు విచారణ జరిపి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి రిమాండ్కు తరలించడం జరిగినది . ఈ యొక్క నిందితులను పట్టుకోవడం లో కృషి చేసిన సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,సైబర్ క్రైమ్ ఎస్. ఐ కృష్ణ మరియు సిబ్బంది ని జిల్లా ఎస్పీ అభినందించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






### హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో పది

## విద్యార్థులకు వార్షిక ఫీజు చెల్లింపు

ప్రజా గొంతుక న్యూస్/జనగామ: జనగామ జిల్లా నర్మేట్ట మండల పరిధిలో ఉన్న వెల్దండ,వెంకిర్యాల, పెద్దపహాడ్ గ్రామాల్లో ఉన్న మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 71 మంది విద్యార్థినీ విద్యార్థులకు దాతల సహకారంతో 8875/-రూ వార్షిక పరీక్ష ఫీజును హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో చెల్లించడం జరిగింది.ఈ ఫీజును దాతలు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విద్యుత్ శాఖ అమృత వెల్దండ,వెంకిర్యాల విద్యార్థులకు 41మందికి గాను 5125/-రూ మరియు పెద్ది స్కిన్ స్పెషలిస్ట్ హాస్పిటల్ అధినేతలు డా.పెద్ది శ్రీకాంత్,డా.రవలి సహకారంతో పెద్దపహాడ్ విద్యార్థులు 30 మందికి 3750/- రూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఒక్కొక్కరికి 125రూ చొప్పున మొత్తం 71 మందికి 8875/-రూ వార్షిక పరీక్ష ఫీజును సోమవారం స్థానిక ఎంఈఓ ఐలయ్య, ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి లకు చెక్కును అందజేసినట్టు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కరుణాకర్,ఉపాధ్యాయులు అంజిరెడ్డి,లక్ష్మణ్, శ్రీధర్,జలీల్,మైపాల్ రెడ్డి, మల్ల రెడ్డి,కుమారస్వామి, హేమావతి,రూపదేవి పాల్గొన్నారు.



## రాజీ మార్గమే రాజమార్గం

జగిత్యాల జిల్లా నవంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ ఈ నెల 15న ప్రత్యేక లోక్ అదాలత్ ఉంటుందని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యేగి జానకి అన్నారు సోమవారం రోజున కోర్టు లో పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు న్యాయమూర్తి జానకి మాట్లాడుతూ రాజీపడదగిన కేసులను రాజీమార్గమే రాజ మార్గం అని కక్షిధారులకు సూచించి ఈ నెల 15 శనివారం రోజున నిర్వహించే స్పెషల్ లోక్అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేల అధికారులు కృషి చేయాలని తెలిపారుఈ సమావేశంలో సిఐ నర్సింహారెడ్డి ,ధర్మపురి వెల్గటూర్ , బుగ్గారం, ఎస్ లు, ఉదయ్ కుమార్, ఉమాసాగర్, సతీష్, రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు, ముగ్గురు విద్యార్థినుల ఎంపిక.

సత్తుపల్లి నవంబర్ 3, ప్రజా గొంతుకు న్యూస్ రాంబాబు:జెడ్పీ బాలికల పాఠశాల విద్యార్థినుల గెలుపు జెండా.రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ముగ్గురు విద్యార్థినుల ఎంపిక.సత్తుపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు క్రీడా రంగంలో తమ ప్రతిభను మరోసారి నిరూపించారు. ఆదివారం అదే పాఠశాలలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్,14 కరాటే ఎంపిక పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి ముగ్గురు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ పోటీల్లో ఎస్.డి. ఆఫ్రిన్, ఎం. పావని, ఎం. ప్రహర్షిక తమ చురుకుదనం, పట్టుదలతో ఆకట్టుకుని పాఠశాల పేరు మరింత ఎత్తుకు చేర్చారు. ఈ విజయం పాఠశాలకు మాత్రమే కాకుండా మొత్తం సత్తుపల్లి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.వారి విజయంపై ప్రధానోపాధ్యాయుడు ఎన్. నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయురాలు (పిడి) చీకటి శ్రీదేవి హర్షం వ్యక్తం చేశారు. వీరు రాష్ట్ర స్థాయిలోనూ బాగా ప్రదర్శించి జాతీయ స్థాయికి వెళ్లాలని మా ఆశయం అని చెప్పారు.ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ,విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో వ్యాయామ ఉపాధ్యాయుల (పిడి) పాత్ర చాలా ముఖ్యమైనది. వారి శిక్షణ, మార్గదర్శకత, ప్రోత్సాహం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయి అని అన్నారు.ఈ విజయంతో అయ్యగారిపేట జెడ్పీ బాలికల పాఠశాల పేరు మళ్లీ వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రులు, విద్యా వర్గాలు విద్యార్థినుల విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.




### బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి బాధ్యత

## అవసరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. స్వప్న రాణి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల వీరేశం జిల్లా కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్పగుడి చౌరస్తాలో బాల్యవివాహాల నివారణపై మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. స్వప్న రాణి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని, వాటి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాల్యవివాహాల నిషేధ చట్టం%-%2006 గురించి వివరించి, 18 ఏళ్లు నిండక ముందే పెళ్లి చేసుకోవడం వల్ల కలిగే మానసిక, శారీరక, ఆర్థిక అనర్థాలను వివరించారు.ఆడపిల్ల పుట్టడం, బ్రతకడం, ఎదగడం, చదవడం అనేవి సమాజం అందరి నినాదమని, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. హెల్ప్‌లైన్ నంబర్లను కూడా విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, అకౌంటెంట్ సమత, సఖి సిఏ స్వప్న, ఐసిపిఎస్ పిహోఎన్ఐ కనకరాజు, నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, పోలీస్ సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మనసున్న మారాజు నిశాంత్ రెడ్డి

జగిత్యాల జిల్లా నవంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామానికి చెందిన కొడిపెల్లి శంకర్ సోమవారం సాయంత్రం జగిత్యాలకి వెళ్తుండగా బండారి గార్డెన్ సమీపంలో ప్రమాదానికి గురవగా అటుగా వెళ్తున్న గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్ తనని గమనించి ప్రమాదానికి గురి అయిన క్షతగాత్రుడు శంకర్ ను జగిత్యాలలోని ఏరియా ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది.



## ముదురుతున్న పులే విగ్రహ స్థలం?

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):జ్యోతిరావ్ పులే విగ్రహానికి సంబంధించి అనేక ప్రాంతాలలో వివాదాలు మరియు ధ్వంసం సంఘటనలు వార్తలలో ఉన్నాయి.?ముఖ్యంగా ఈ మధ్య కాలంలో జరిగిన వరంగల్ జిల్లా లోని సంఘటన ? కరీమాబాద్‌లోని ఉర్సు దర్గా ఆటోస్టాండ్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పులే విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.ఇలా ధ్వంసం చేయడం ఇది మూడోసారి అని స్థానిక బీసీ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది ఇలా ఉండగా కొత్తగా పూలే విగ్రహం మీద మాజీ ఎమ్మెల్యే రాజకీయ రంగు పూస్తున్నాడట.వివరాల్లోకి వెళితే గతంలో ఉన్న పులే విగ్రహ స్థలంలో ఇప్పుడు కొత్త విగ్రహానికి ఎలాంటి అభ్యతరాలు లేనప్పటీకి పులే విగ్రహం పెద్దగా పెట్టాలని కొంత స్థలం ఎక్కువ కేటాహించాలని సన్నాయాలు చేస్తున్నారు.దీనికి పక్కన ఉన్న ఆటో స్టాండ్ వాళ్ళు మరియు 5 రూపాయలా భోజనం అన్నపూర్ణ క్యాంటీన్ ని తీసివేయాలని ప్రయత్నం జరుగుతుంది అని వినికిడి.ఇ స్థలంలో ఉన్న పూర్తి వివరాలు అధికారులు స్పందిచాలని స్థానికులు కోరుతున్నారు.



## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థినిలకు అభినందనలు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ వారు నిర్వహించిన అండర్ 17 బాలికల కబడ్డీ పోటీలో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థినిలు నలుగురు 1. మౌనిక 2. బాల పౌర్ణమి క 3. ఉదయశ్రీ 4. నవ్యా రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మధిర టీం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం రావటానికి కృషి చేశారు.రేపు కొత్తగూడెంలో రాష్ట్రస్థాయి ఎంపికలకు ఈ నలుగురు విద్యార్థులు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా విద్యార్థినిలకు శిక్షణ ఇచ్చిన పీఈటీలు ప్రవీణ్ కుమార్ శివ యాసీన లను ఎంపికైన విద్యార్థినిలను శ్రీనిధి విద్యాసంస్థ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ బి అంజన బాబు,డైరెక్టర్ సిహెచ్ చందు ఇన్చార్జి ప్రిన్సిపల్ డి. శ్రీనివాస్ అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.



## ఏఐ ల్యాబ్‌లతో విద్యా ప్రమాణాలు

### పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం నవంబర్ 3: పిల్లల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఏఐ ల్యాబ్‌లను సక్రమంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం ఆయన పెద్దపల్లి మండలం రంగాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 3 నుంచి 5వ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి, బోధన విధానంపై అధ్యాపకులతో మాట్లాడారు. ఏఐ సాంకేతికతను వినియోగించి ఆంగ్లం, తెలుగు, గణితం వంటి విషయాలను సులభంగా అర్థమయ్యే రీతిలో సీ గ్రేడ్ విద్యార్థులకు బోధించాలని సూచించారు. ఏఐ టూల్స్ ద్వారా పిల్లల్లో వచ్చిన అభివృద్ధిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సాంకేతికత ఆధారిత బోధన పద్ధతులు విద్యార్థుల్లో ఆసక్తి, సృజనాత్మకత పెంచుతాయని పేర్కొన్నారు. ఈ సందర్శనలో టీచర్ స్నేహ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ వేగవంతం చేయాలని మంత్రి వాకాటి శ్రీహరి







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సూచించారు. సోమవారం ఆయన హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో చేపల పంపిణీపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ 122.22 కోట్ల వ్యయంతో 83 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలను 26,357 నీటి వనరుల్లో నవంబర్ 20 నాటికి పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ఆలస్యం అవుతున్న జిల్లాలు వేగం పెంచాలని కలెక్టర్లను సూచించారు.చేపల పంపిణీ వివరాలు, రవాణా వాహనాల సమాచారం టీ-మత్స్య యాప్ లో నమోదు చేయాలని, పారదర్శకంగా చేప పిల్లల విడుదల జరగాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి నీటి వనరునకు విడుదల వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని, మత్స్యకారుల ఇబ్బందులు నివారించాలని సూచించారు.చేపల కార్యక్రమం పర్యవేక్షణకు పలు శాఖల అధికారులను నియమించాలని, చేపల ఉత్పత్తి పెంపు, మార్కెట్ ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ చేప పిల్లల సరఫరాదారులను గుర్తించి, నిర్దేశిత గడువులోగా పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం04



# ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం,సుఖమయం.

జగిత్యాల జిల్లా నవంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ సోమవారం జగిత్యాల నుండి కాణిపాకం,వేలూరు గోల్డెన్ టెంపుల్ ద్వారా అరుణాచలం కు జగిత్యాల డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు వెళ్లడం జరిగింది ఇట్టి బస్సులో జగిత్యాల పట్టణకు చెందిన ప్రయాణికులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. డిపో మేనేజర్ కల్పన మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మన ఆర్టీసీ బస్సులను తీర్థయాత్రలకు పెళ్లిలకు అద్దెకు ఇస్తున్న విషయం తెలిసిందే ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణం ఉంటుంది అన్ని తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుల్లో పుష్ బ్యాక్ సీట్లు ఉండటంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ శ్రీనివాస్,ఎం.ఎఫ్ కవిత, బస్ స్టేషన్ ఎస్ ఎం బెజ్జంకి రవీందర్రావు,డిపో ఉద్యోగులు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# 2023 - 24 సంవత్సరంలో మంజూరైన






గుండాలపాడు బీటీ రోడ్డుకు,ఫారెస్ట్ అనుమతులు ఇప్పించి వెంటనే రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ ప్రజా గొంతుక నవంబర్ 3 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి 2023 – 24 సంవత్సరంలో మంజూరైన గుండాలపాడు బీటీ రోడ్డుకు,ఫారెస్ట్ అనుమతులు ఇప్పించి వెంటనే రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో న సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు,పాత గుండాలపాడు గ్రామపంచాయతీ లోని 7 గ్రామాల ఆదివాసీలతో ధర్నా నిర్వహించి,ఐటీడీఏ పీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ ములకలపల్లి మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నూపా భాస్కర్,జిల్లా నాయకులు కల్లూరు కిషోర్ లు మాట్లాడుతూ,ములకలపల్లి మండలం,పాత గుండాలపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల,పాత గుండాలపాడు,కొత్త గుండాలపాడు,పాల వాగు,ఒర్రె గుంపు 5) పగడాల వెంకన్న నగర్,చలమన్న నగర్,చింతలపాడు గ్రామాల గిరిజన ఆదివాసీల నులు 7 గ్రామాలలో నివసించుచున్న వారంతా గిరిజను (ఆదివాశీల)లే నని,ఆ గ్రామాల్లో వేరే కులం వాళ్ళు ఎవరు లేరని అన్నారు.ఆ గ్రామాల ఆదివాసీలు,నిత్యం వందల మంది,మండల కేంద్రం ములకలపల్లి కి, ఐ టి ది ఏ భద్రాచలం కు,జిల్లా కేంద్రం కొత్తగూడెం లకు అధికారులను కలవడానికి, తదితర అవసరాలకు కొరకు వెళ్లాలంటే,మా 7 గ్రామాల నుండి మేము 10 కిలో మీటర్లు కాలినడకన, నడిచి రాజీవ్ నగర్ బి టి రోడ్ కు చేరి అక్కడ ఆటోలు ఎక్కి వెళ్తున్నారని అన్నారు.ఆ గ్రామాలకు ఆటోలు,అంబులెన్సు కూడా వెళ్లదని,కావున వారి బాధలు వారికే కే తెలుసునని అన్నారు.వారి గ్రామాలకు రహదారి సౌకర్యం లేక,గత అనేక సంవత్సరముల నుండి ప్రభుత్వానికి విన్నవించగా,2023 – 24 సంవత్సరములో ములకలపల్లి మండలం,తిమ్మంపేట గ్రామపంచాయితీ పరిధిలోని రాజీవ్ నగర్ గ్రామ ఆర్ అండ్ బి రోడ్డు నుండి పాత గుండాలపాడు మీదుగా కొత్త గుండాలపాడు గ్రామం వరకు బిటి రోడ్డు మంజూరు చేసినారని,ఈ సంవత్సరం రాజీవ్ నగర్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి గుండాలపాడు వైపు రెవెన్యూ పరిధి వరకు,అట్లాగే గుండాలపాడులో కూడా రెవెన్యూ పరిధి వరకు బీటీ రోడ్డు పూర్తి చేసినారు.కానీ రాజీవ్ నగర్ గ్రామ రెవిన్యూ పరిధి నుండి గుండాలపాడు రెవెన్యూ పరిధి వరకు మధ్యలో సుమారు 6 కిలో మీటర్లు వరకు ఉన్న రోడ్ ఫారెస్ట్ ఏరియా ఉన్నందున,ఫారెస్ట్ అనుమతులు లేవని రోడ్డు నిర్మాణం ఆపివేసినారు.అందు వలన పైన పేర్కొన్న 7 గ్రామాల గిరిజను (ఆదివాసీ) లము,నిత్యం ప్రయాణించటానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రోడ్డు నిర్మాణం చేయడానికి కొత్తగా అడవి నరకవలసిన అవసరం లేదని, ప్రభుత్వ రెవిన్యూ రికార్డుల ప్రకారం రాజీవ్ నగర్ గ్రామ ఆర్ అండ్ బి రోడ్డు నుండి గుండాలపాడు వరకు నక్ష (మ్యాప్) ఆధారంగా రోడ్డు ఉన్నదని,అట్టి రోడ్డుకు గతంలో ఐటీడీఏ భద్రాచలం వారి ద్వారా మెటల్ రోడ్డు కూడా వేసి యున్నదని అన్నారు.కనుక ఇప్పటికైనా మంజూరు.అయినా గుండాలపాడు బి టి రోడ్ కు, ఫారెస్ట్ అనుమతులు ఇప్పించి వెంటనే బీటీ రోడ్డును నిర్మించి మాకు రహదారి సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఐటీడీఏ పీవో జోక్యం చేసుకొని రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయించాలని, లేనిచో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల్ని పెద్ద ఎత్తున కదిలించి ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు కారం వెంకటేశ్వర్లు, వెలకం చలమన్న, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు నూపా సరోజిని నాయకత్వం వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ పగడాల వెంకన్న నగర్ గ్రామ నాయకులు పోడియం రవి, పాత గుండాలపాడు గ్రామ నాయకులు సున్నం శంకర్, చలమన్న నగర్ గ్రామ నాయకులు సోయం రాము, వెలకం వెంకటేష్, కుర్సం ముకేశ్, కనితి రాము, చింతలపాడు గ్రామ నాయకులు మడివి సునీల్, ముసకి హేమంత్, ఒర్రె గుంపు గ్రామ నాయకులు రవి, పాలవాగు గ్రామ నాయకులు పద్దం ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.



# -తెలంగాణ రాష్ట్ర వడ్డెర కులాలకు మరింత అభివృద్ధి చేస్తామని హామీ

– మాజీ మంత్రి హరీష్ రావు కేటీఆర్కు.– జోగులాంబ గద్వాల జిల్లా వడ్డెర సంఘం సభ్యులు అభినందనలు. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి బయిలమల్లు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పిట్లమల్లేష్, రాష్ట్ర బృందం వారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ శాఖ మంత్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు గారిని కలిసి వడ్డెర ప్రజల గురించి వారి కష్టాల గురించి వారికి వివరించడం జరిగింది. వడ్డెర ప్రజలకు 50 ఏళ్ల పైబడిన వారికి బీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ వారిని అడగడం జరిగింది. వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తరపున వడ్డెర కుల అభివృద్ధి కోసం తాము పాటుపడతామని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రతి ఒక్కరికి సీట్లు వచ్చేలా చేస్తామని, అలాగే కార్పోరేటర్లను, మున్సిపల్ కౌన్సిలర్లను, సీట్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తెలంగాణ వడ్డెర సంఘం%ఒ% చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర నాయకులు మరియు సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.తెలంగాణ లో ఉన్న వడ్డెర కుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రాష్ట్ర బృందానికి ప్రత్యేకంగా జోగులాంబ గద్వాల జిల్లా వడ్డెర సంఘం తరపున అభినందనలు తెలపడం జరుగుతోంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చాలా చేయాలని చేపట్టి ముందుకు పోవాలని కోరడం జరుగుతుంది. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని కుల అభివృద్ధి కోసం కృషి చేయాలని మా జోగులాంబ గద్వాల జిల్లా తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలంగాణ వడ్డెర సంఘం %ఒ% చారిటబుల్ ట్రస్ట్ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ తరపున మాజీ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో గద్ద కుమారస్వామి అనే రైతు కు సంబంధించిన పంట పొలాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ తో కలిసి మొంథా తుఫాన్ కు నష్టపోయిన పంటను బిజెఎల్పీ నేత,బిజెపి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ. రైతు పండించినటువంటి పంట చేతికి వచ్చిన తర్వాత మొంథా తూఫాన్ కి పూర్తిగా నీలమట్టం అయింది. గ్రామంలో ఎటువంటి పంట నష్టం జరగలేదని అధికారులు ఎన్ మోరేషన్ చేయకుండా ఈ దాటను పంపకపోవడం చాలా బాధాకరం. తీరా ఇక్కడికి వస్తే పూర్తిగా పంట నష్టం జరిగి రైతులు ఇబ్బంది పెడితే కానీ అధికారులు పంపిన దాటలో గ్రామం పేరుగాని రైతు పేరు గాని లేకపోవడం వలన రైతుకు జరిగిన నష్టం ప్రభుత్వాలు ఎక్కడ లేకపోవడం చాలా బాధాకరం. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని ప్రభుత్వం ఒకవైపు చెపుతూ ఉంటే కానీ 10 లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని ఎన్నో రైతు సంఘాలు చెబుతున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని ఎకరాల వద్ద నష్టం జరిగిందో జరిగిన పంట నష్ట పరిహారం ఎప్పటిలోగా ఇస్తారో ప్రభుత్వం ఇంకా ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటు. కేవలం నష్టపరిహారం ఇస్తామని పేపర్ ప్రకటనలు తప్ప ఇంతవరకు రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం చాలా బాధాకరం.మీరు పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఎకరానికి 20000 రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు మీరు ముఖ్యమంత్రి అయిన తర్వాత కేవలం రైతులకు నష్టపరిహారం 10,000 ఇస్తారని చెప్పడం ఎంతవరకు సమంజసం. ప్రతి రైతు కు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తా ఉంది. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా నిస్వార్థంగా ప్రతి ఎకరానికి ఎన్యూరేషన్ చేయాల్సింది. మరొకసారి సర్వే చేయించి ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమరని, రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్, బల్ల శ్రీనివాస్, బేజడి బీరప్ప, మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, చిమ్మూల నరేందర్ రెడ్డి,కురెల్ల వెంకన్న, శేసిధర్ రెడ్డి, మరియు మండల నాయకులు పెండం నాగేష్, చక్రపాణి,రమేష్,వెంకటేష్, రాంబాబు ,సాంబయ్య మరియు గ్రామ మండల జిల్లా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మీసేవ కేంద్రాల్లో అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు: తహసీల్దార్ ధీరజ్ కుమార్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని మీసేవ నిర్వాహకులు వినియోగదారుల వద్ద నుండి అధిక చార్జీలు వసూలు చేయకుండా జాగ్రత్తపడాలని తాసిల్దార్ ధీరజ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని మీసేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రతి వినియోగదారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రభుత్వం నిర్దేశించిన చార్జీల పట్టికను ప్రతి కేంద్రంలో స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించడంలో మీసేవ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని ఆయన గుర్తు చేశారు. ఎలాంటి లోపాలు, ఫిర్యాదులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వినియోగదారుల నుంచి వచ్చే సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తాసిల్దార్ సూచించారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం ప్రతి నిర్వాహకుడు క్రమశిక్షణతో వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర హస్తకళ డిపార్ట్మెంట్ అవార్డు పొందిన కంచ సమత




ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):తెలంగాణ రాష్ట్ర హస్తకళల డిపార్ట్ మెంట్ ద్వారా రాష్ట్ర అవార్డ్ పొందిన వరంగల్ వాసి%ఠ%కంచ సమతకు అభినందనలు తెలిపిన టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత..తండ్రికి తగ్గ తనయురాలు.కంచ సమత డాటర్ ఆఫ్ నర్సింగరావు ,ఉర్సు,కరీమాబాద్ వరంగల్.నేడు ప్రాచీన కాలంలోని చేనేత వృత్తులు అంతరించిపోతున్న సమయంలో,తండ్రి మార్గంలో నడిచి తండ్రికి తగ్గ తనయురాలుగా చేనేత తివాచీలో ఫ్లవర్ డిజైన్ తయారు చేసి మన వరంగల్ నుంచి తెలంగాణ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ స్టేట్ అవార్డుకి ఎంపిక కావడం మనకు గర్వకారణం.ఈరోజు జరిగిన గాంధీ శిల్ప బజార్ నియర్ అంబేద్కర్ స్టాచు హైదరాబాద్ లో ఎగ్జిబిషన్లో తుమ్మల నాగేశ్వరరావు హానరబుల్ మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్ అగ్రికల్చర్ మార్కెటింగ్,కో ఆపరేషన్,అండ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ చేతుల మీదుగా స్టేట్ అవార్డును అందుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో శైలజ రామేయర్,ఐఏఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ టు గవర్నమెంట్ ఐఎన్సి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంకా తదితరులు ముఖ్యులు పాల్గొనడం జరిగినది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చెరువులో మునిగి వృద్ధుడు మృతి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలంలోని మడక గ్రామంలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆవుల పెద్ద రాజయ్య (72) చెరువు కట్ట వద్ద బహిర్భూమికి వెళ్లి కడుక్కోవడానికి నీటిలోకి దిగగా, ప్రమాదవశాత్తు జారి మునిగి మృతిచెందాడు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. సమాచారం అందిన వెంటనే ఓదెల పోలీసులు అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, అనంతరం శవపరీక్ష కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు ఆవుల కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.



# కడుపునొప్పిని తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఇల్లంతకుంట మండలం సీతంపేట గ్రామానికి చెందిన పిట్టల మహేష్ (23) కడుపునొప్పిని భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి ఓదెల మండలం మడక గ్రామంలో పురుగుమందు తాగి మృతి చెందాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తండ్రి వెంకటేశు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నా

# కాంగ్రెస్ పార్టీ ఆస్తి నీ కాపాడుకున్నాం..

## ఇది కార్యకర్తల సమష్టి కృషి.కేవలం ట్రైలర్ మాత్రమే ,సినిమా ముందుంది..పొదేం,పాయం వెల్లడి..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజా గొంతుక నవంబర్ 3:మణుగూరుపట్టణంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సోమవారం నాడు భద్రాది కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదేం వీరయ్య,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివారం నాడు మణుగూరు పట్టణంలో జరిగిన పరిణామాల గురించి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (ఇందిరమ్మ భవనం) ప్రస్తుతం బి.ఆర్.ఎస్ కార్యాలయం ఉన్న దానిని పార్టీ కార్యకర్తలు స్వాధీనం చేసుకోవటం పై వారి ఎన్నొ ఏళ్లుగా చేస్తున్న పోరాటానికి పలితం అన్నారు. గతంలో అంటే 1985 లో పట్టణానికి చెందిన కాంగ్రెస్ అభిమాని సత్యనారాయణ (హరిబాబు తండ్రి) భూమి విరాళంగా ఇచ్చారని, 2009 నియోజక వర్గం లో ప్రతి కార్యకర్త ఇటుక ఇటుక పేర్చి ఇందిరమ్మ భవనం గా నిలబెట్టాలని వారి కష్టం ,కృషి,చెమట కార్యాలయం ప్రతి రూపం అని తెలిపారు. నియోజక వర్గంలో దిక్కులు తెలవని వ్యక్తి రేగ కాంతారావు ను తీసుక వచ్చి ఆయన విజయాన్ని ప్రతి కార్యకర్త భుజాల పై వేసుకొని గెలిపించుకున్నారని తెలిపారు. ఆయన మాత్రం తల్లి పాలు తాగి గుండెల మీద తన్నినట్టు కన్నా తల్లి లాంటి పార్టీని మోసం చేసి స్వలాభం కోసం పార్టీ మారి పార్టీ భవనాన్ని కూడా కబ్జా చేసిన చరిత్ర ఆయనది అని తెలిపారు. గుండా గిరి, దందాలకు ఆయనే కేరాఫ్ అడ్రస్ అని దుయ్యబట్టారు. శాంతి యుతంగా కార్యాలయాన్ని స్వాధీనం చేసుకుందామని వెళ్లిన మా కార్యకర్తల పై మొదట గా వారి కార్యాలయం సిబ్బంది దాడి చేశారని తెలిపారు. కార్యకర్తలకు కష్టం వస్తె ప్రాణం ఇవ్వటానికి పాయం వెంకటేశ్వర్లు ఉన్నాడని ఆవేదన తో తెలిపారు. భవనం గురించి మాట్లాడకుండా రేగ పిచ్చిపట్టినట్టు జూబ్లీ హిల్స్ ఎన్నికలు,ఇకేందో అని చెప్పటం ఆయన వివేకం కు వదిలెయ్యాలని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను కాపాడుకుందాం అని నెల రోజుల పాటు ముఖ్య నాయకులు ధర్నాలు చేస్తే పోలీసులను పెట్టీ భయభ్రాంతులకు గురి చేసిన విషయం మరిచితే ఎలా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,పార్టీ అని విభాగాల నాయకులు , కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.